నిర్మాతలు : శ్రీ అవసరాల మురళీకృష్ణ
నిర్మాణ సంవత్సరం : 2003
ముఖ్యమైన ఉత్సవాలు : నవంబర్ 2019
ప్రస్తుత బాధ్యులు : శ్రీ అవసరాల మురళీకృష్ణ (7842979555)

శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం



ఊరు (సమీప పట్టణం పేరుతో) : వెలగతోడు (మండపేట దగ్గర)
నిర్మాతలు : శ్రీ అవసరాల కామేశ్వరరావు మరియు శ్రీ అవసరాల వీర్రాజు (శ్రీ అవసరాల అనంతరావు గారి మనుమలు)
నిర్మాణ సంవత్సరం : 2026
ముఖ్యమైన ఉత్సవాలు : సుబ్రహ్మణ్య షష్ఠి,
ప్రస్తుత బాధ్యులు : శ్రీ అవసరాల వీర్రాజు (9908914922)

మన ఆధ్యాత్మిక సేవా చిహ్నాలు

శ్రీ రుక్మిణి సహిత రాజగోపాల స్వామి ఆలయం



ఊరు (సమీప పట్టణం పేరుతో) : లింగంపర్తి (ఏలేశ్వరం మండలం) , కాకినాడ జిల్లా.
నిర్మాతలు : శ్రీ అవసరాల చిట్టి తిమ్మన్న
నిర్మాణ సంవత్సరం : 1915
ముఖ్యమైన ఉత్సవాలు : ప్రతి సంవత్సరం మార్చిలో వార్షికోత్సవం, ఉగాది నాడు పంచాంగ శ్రవణం, ధనుర్మాసంలో ప్రత్యేక పూజలు
ప్రస్తుత బాధ్యులు : శ్రీ అవసరాల తిరుమలరావు (9866490545)

నెమలివారి ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం



ఊరు (సమీప పట్టణం పేరుతో) : మదనపల్లె
నిర్మాతలు : నెమలి కుటుంబ సభ్యులు
నిర్మాణ సంవత్సరం : 1855 (1996లో పునరుద్ధరించబడింది)
ముఖ్యమైన ఉత్సవాలు : శ్రీరామ నవమి, హనుమ జయంతి
ప్రస్తుత బాధ్యులు : శ్రీ నెమలి ఎస్.ఎన్ ప్రసాద్ (9440272500), నెమలి రాజశేఖర్ (9440286327)

శ్రీ కల్యాణ కోదండ రామాలయం



ఊరు (సమీప పట్టణం పేరుతో) : కట్టెంపూడి (పొన్నూరు సమీపంలో, గుంటూరు జిల్లా)
నిర్మాతలు : శ్రీ సంబరాజు రామారావు మరియు శ్రీ సంబరాజు నరసింహారావు
నిర్మాణ సంవత్సరం : 1925 (2026లో పునర్నిర్మించబడింది)
ముఖ్యమైన ఉత్సవాలు : శ్రీరామ నవమి, హనుమ జయంతి, ధనుర్మాసం, ముక్కోటి ఏకాదశి
ప్రస్తుత బాధ్యులు : శ్రీ పి వి మనోహర్ రావు (9866268797)

ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం



ఊరు (సమీప పట్టణం పేరుతో) : వాకతిప్ప
నిర్మాతలు : శ్రీ అవసరాల రత్నజీ రావు
నిర్మాణ సంవత్సరం : 2008
ముఖ్యమైన ఉత్సవాలు : హనుమ జయంతి, వార్షికోత్సవం మొదలైనవి
ప్రస్తుత బాధ్యులు : శ్రీ అవసరాల రత్నాజీరావు (9966535122)

మన ఆధ్యాత్మిక సేవా చిహ్నాలు

శ్రీ కామేశ్వరి కామేశ్వర స్వామి దేవాలయం



ఊరు (సమీప పట్టణం పేరుతో) : భీమవరపుకోట (తుని దగ్గర) , కాకినాడ జిల్లా.
నిర్మాతలు : శ్రీ అవసరాల లక్ష్మీ నరసింహ అప్పారావు
నిర్మాణ సంవత్సరం : 1917 (2000లో పునరుద్ధరించబడింది)
ముఖ్యమైన ఉత్సవాలు : మహాశివరాత్రి, కార్తీక మాసంలో ఏకదశ రుద్రాభిషేకం మరియు లక్షపత్రి పూజ
ప్రస్తుత బాధ్యులు : శ్రీ అవసరాల వెంకట లక్ష్మీ నరసింహ అప్పారావు (9704504505)

శ్రీ ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం



ఊరు (సమీప పట్టణం పేరుతో) : బుడుమూరు, శ్రీకాకుళం జిల్లా. (శ్రీకాకుళం నుండి 20 కి.మీ.)
నిర్మాతలు : బచ్చు కుటుంబ సభ్యులు
నిర్మాణ సంవత్సరం : 250 సంవత్సరాల క్రితం
ముఖ్యమైన ఉత్సవాలు : వైశాఖ శుక్ల చతుర్దశి నాడు కల్యాణోత్సవం
ప్రస్తుత బాధ్యులు : శ్రీ బచ్చు వేంకట రంగనాధస్వామి 8763860849

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం



ఊరు (సమీప పట్టణం పేరుతో) : టెక్కలి, శ్రీకాకుళం జిల్లా. (సమీప పట్టణం నౌపాడ)
నిర్మాతలు : బచ్చు కుటుంబ సభ్యులు
నిర్మాణ సంవత్సరం : 200 సంవత్సరాల పూర్వం
ముఖ్యమైన ఉత్సవాలు : భోగి రోజున గోదా కళ్యాణం, హనుమాన్ జయంతి, కృష్ణాష్టమి మొదలైనవి
ప్రస్తుత బాధ్యులు : దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆధ్యాత్మిక కేంద్రం



ఊరు (సమీప పట్టణం పేరుతో) : బూరుగుపూడి (రాజమండ్రి విమానాశ్రయం సమీపంలో)
నిర్మాతలు : శ్రీ అనంతాత్ముల బాలాజీ
నిర్మాణ సంవత్సరం : 2023
ముఖ్యమైన ఉత్సవాలు : మే నెలలో బ్రహ్మోత్సవాలు, తిరుమలలో వలె అన్ని పూజలు/ సేవలు వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం
ప్రస్తుత బాధ్యులు : శ్రీ అనంతాత్ముల బాలాజీ (9490168555)



గోల్కొండ రాజ్య వైభవ నిర్మాతలు

అక్కన్న-మాదన్నలు

- పున్నమరాజు

దక్షిణ భారతదేశ చరిత్రలో ధైర్యం, దూరదృష్టి, పరిపాలనా సామర్థ్యం, ధర్మనిష్ఠలకు ప్రతీకలుగా నిలిచిన మహనీయులలో అక్కన్న, మాదన్నలు ప్రముఖులు. గోల్కొండ రాజ్య చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిన ఈ సోదరులు కేవలం మంత్రులుగానే కాకుండా ప్రజాహితాన్ని పరమావధిగా భావించిన సమర్థ పరిపాలకులుగా చిరస్థాయిగా నిలిచారు.

నేటి తెలంగాణ ప్రాంతంలోని హనుమకొండ సమీపంలో ఒక తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన అక్కన్న-మాదన్నల తండ్రి భానోజీ పంతులు ప్రభుత్వోద్యోగి. చారిత్రక ఆధారాలు పూర్తిగా లభించనప్పటికీ వీరిని గోల్కొండ వ్యాపారి వంశీయులుగా పెద్దలు గుర్తిస్తున్నారు. చిన్ననాటి నుంచే సంస్కృతం, తెలుగు, పారశీక భాషలలో ప్రావీణ్యం సంపాదించిన ఈ సోదరులు తమ ప్రతిభతో గోల్కొండ రాజసభలో ప్రవేశించారు. భద్రాచల రామదాసుగా పేరొందిన కంచెర్ల గోపన్న అక్కన్న-మాదన్నల మేనల్లుడు.

ఆ కాలంలో గోల్కొండను పాలిస్తున్న కుతుబ్‌షాహీ వంశానికి చెందిన ఏడవ సుల్తాన్ అబుల్ హసన్ తానీషా వారిద్దరి ప్రతిభను గుర్తించి ఉన్నత పదవులు అప్పగించాడు. మాదన్నను ప్రధానమంత్రిగా, అక్కన్నను కీలక పరిపాలనా పదవిలో నియమించడంతో గోల్కొండ రాజ్య పరిపాలనలో తెలుగు ప్రజలకు అపూర్వమైన ప్రాధాన్యత లభించింది. మాదన్న ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాజ్య పరిపాలనలో అనేక సంస్కరణలు చేపట్టాడు. ఆదాయ వ్యవస్థను పటిష్ఠం చేసి ప్రభుత్వ ఖజానాను బలోపేతం చేశాడు. అవినీతిని అరికట్టి సమర్థ పరిపాలనను నెల కొల్పాడు. వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం ఇచ్చాడు. ప్రజల సంక్షేమమే రాజ్యాభివృద్ధికి మూలమని భావించి అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాడు.

అక్కన్న-మాదన్నల పాలనలో హిందూ దేవాలయాలకు విశేష ప్రోత్సాహం లభించింది. అనేక ఆలయాలకు భూములు, ధనసహాయాలు అందించ బడ్డాయి. ముఖ్యంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి వీరు అందించిన సహకారం విశేషమైనది. హిందూ ధర్మ వ్యాప్తికి వారు చేసిన సేవలు ప్రజలలో వారికి విశేష గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. అయితే వారి అభ్యుదయం అందరికీ నచ్చలేదు. రాజసభలోని కొందరు విదేశీ అమీరులు, ముస్లిం ప్రభువులు అక్కన్న,మాదన్నల ప్రభావాన్ని అసూయతో చూశారు. మరోవైపు మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దక్షిణ భారతదేశంపై తన ఆధిపత్యాన్ని విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఈ రాజకీయ పరిస్థితులు అక్కన్న, మాదన్నలకు ప్రతికూలంగా మారాయి. క్రీ.శ. 1686 ప్రాంతంలో కుట్రదారులు ఈ సోదరులపై దాడి చేసి వారిని అత్యంత క్రూరంగా హత్య చేశారు. వారి మరణం గోల్కొండ రాజ్యానికి తీరని లోటుగా మారింది. కొద్ది కాలానికే మొఘల్ సైన్యాలు గోల్కొండను ఆక్రమించాయి. అక్కన్న, మాదన్నలు జీవించి ఉండి ఉంటే గోల్కొండ పతనం అంత త్వరగా జరిగి ఉండకపోయేదని చరిత్రకారుల అభిప్రాయం.

అధికారం అంటే స్వార్థసాధన కాదని, ప్రజాసేవకు ఒక పవిత్ర బాధ్యత అని అక్కన్న-మాదన్నలు నిరూపించారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా ధర్మాన్ని, న్యాయాన్ని విడిచి పెట్టని వారి వ్యక్తిత్వం నేటికీ స్ఫూర్తిదా యకం. పరిపాలనా దక్షత, ప్రజాహితం, సాంస్కృతిక పరిరక్షణ, దేశభక్తి వంటి విలువలకు వారు నిలువెత్తు ప్రతిరూపాలు.

కాలగర్భంలో ఎన్నో రాజ్యాలు కలిసిపోయాయి, ఎన్నో అధికారుల పేర్లు మరుగునపడ్డాయి. కానీ తమ కార్యదీక్షతో, ప్రజాహిత సంకల్పంతో, రాజ్యాభివృద్ధికి చేసిన అసాధారణ సేవలతో అక్కన్న,మాదన్నలు చరిత్రలో శాశ్వత స్థానం సంపాదించారు. గోల్కొండ వైభవ గాథలో వారి పేరు ఒక అధ్యాయం కాదు, ఒక యుగం. అక్కన్న, మాదన్న సోదరుల్ని 'గోల్కొండ రాజ్య వైభవ నిర్మాతలు' అని అభివర్ణించడం, చరిత్ర వారికి అందించే సముచిత గౌరవం.

దాస భక్తికి నిదర్శనం భక్త రామదాసు



-పున్నమరాజు

దైవ దర్శనం కోసం కోట్లాది హృదయాలు పరితపిస్తాయి, కానీ భక్తుని ఆవేదనకు కరిగి దేవుడే ప్రత్యక్షమైన సందర్భాలు చరిత్రలో అత్యంత అరుదు. అటువంటి అపూర్వ భక్తి వైభవానికి ప్రతీక భద్రాచల రామదాసు చరిత్ర. రామదాసు గా మారిన కంచర్ల గోపన్న జీవితం మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది.నిజమైన భక్తి కేవలం పూజలు ప్రార్థనలకు మాత్రమే పరిమితం కాదు. త్యాగం, సేవ, విశ్వాసం, ధర్మనిష్ఠల్లో ప్రతిఫలిస్తుంది. రాజదండనలను, చెరసాల కష్టాలను, అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ తన ఆరాధ్యదైవమైన శ్రీరామునిపై విశ్వాసం కోల్పోని మహాభక్తుడు భద్రాచల రామదాసు.

కంచెర్ల గోపన్న 1620 ప్రాంతంలో ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో లింగన్నమూర్తి, కామాంబ దంపతులకు జన్మించారు. చిన్ననాటి నుంచే భక్తి భావనతో పెరిగిన గోపన్న, రఘునాథ భట్టాచార్యుల ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంలో శ్రీరాముణ్ని ఆరాధించారు. కమలమ్మను వివాహం చేసుకుని, కుటుంబ జీవితం గడుపుతూనే భగవన్నామ స్మరణను తన జీవిత లక్ష్యంగా చేసుకున్నారు.



గోల్కొండ సుల్తాన్ తానీషా కొలువులో ఉన్నత పదవుల్లో ఉన్న గోపన్న మేనమామలు అక్కన్న, మాదన్నల సిఫారసుతో గోపన్న పాల్వంచ పరగణాకు తహసీల్దారుగా నియమితుడయ్యారు. ఆ పరగణాలోని భద్రాచలం గ్రామంలో శ్రీరాముని పురాతన ఆలయం శిథిలావస్థలో ఉండేది. రామ భక్తురాలైన పోకల దమ్మక్క ఆలయ పునర్నిర్మాణం కోసం చేసిన అభ్యర్థన మేరకు శ్రీరామభక్తుడైన గోపన్న ఆ పనిని తన జీవిత ధ్యేయంగా స్వీకరించారు. ప్రజల నుండి విరాళాలు సేకరించినప్పటికీ ఆలయ నిర్మాణానికి కావలసిన మొత్తం సమకూరలేదు. ఆయన వసూలు చేసిన శిస్తు ధనంలో కొంత భాగాన్ని ఆలయ నిర్మాణానికి వినియోగించారు. ఇదే ఆయన జీవితంలో కీలక మలుపుగా మారింది.రాజధనాన్ని ఆలయ నిర్మాణానికి వినియోగించాడనే ఆరోపణతో తానీషా గోపన్నను అరెస్టు చేసి గోల్కొండ కోటలో పన్నెండు సంవత్సరాల కారాగార శిక్ష విధించాడు. గోపన్న ఆ చెరసాలనే దేవాలయంగా మార్చుకున్నారు. గోడలపై సీతారామ లక్ష్మణాంజనేయుల చిత్రాలను గీసుకొని వారిని స్మరిస్తూ కాలం గడిపారు.అతని హృదయంలోని వేదన, భక్తి, విశ్వాసం కీర్తనల రూపంలో వెలువడింది.

సంపూర్ణ రామదాస భావనతో గోపన్న రచించిన 'పలుకే బంగారమాయెనా', 'ననుబ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లి', 'ఇక్ష్వాకు కులతిలక', 'అంతా రామమయం' వంటి అనేక

అజరామర కీర్తనలు ఈ కాలంలోనే ఆవిష్కృతమయ్యాయి. శరణాగతి, త్యాగం, అనన్య భక్తి గోపన్న ను రామదాసుగా మార్చాయి. తన బాధను వ్యక్తం చేస్తూనే, రాముడి పై ఆచంచలమైన ప్రేమను ప్రకటించిన ఆ కీర్తనలు నేటికీ కోట్లాది హృదయాలను ఆధ్యాత్మిక తరంగాలలో ఓలలాడిస్తున్నాయి.

భక్తుల విశ్వాసం ప్రకారం, స్వయంగా శ్రీరాముడు, లక్ష్మణుడు తానీషా వద్దకు వెళ్లి ఆరు లక్షల వరహాలు చెల్లించి రామదాసు విడుదలకు కారణమయ్యారు.ఆ నాణేలు 'రామటంకాలు'గా ప్రసిద్ధి చెందాయి. ఈ అద్భుత సంఘటనతో తానీషా రామదాసు గొప్పతనాన్ని గ్రహించి ఆయనను విడుదల చేయించాడు. అంతేకాక భద్రాచల శ్రీరాముని సేవ కోసం భూములు కూడా దానం చేశాడు. అప్పటి నుండి భద్రాచల శ్రీ సీతారాముల కళ్యాణానికి ప్రభుత్వమే ముత్యాల తలంబ్రాలు పంపే సంప్రదాయం ప్రారంభమై నేటికీ కొనసాగుతోంది.

తెలుగు భక్తి సంగీత చరిత్రలో తొలితరం వాగ్గేయకారులలో రామదాసు ఒక మహోన్నత శిఖరం. 'దాశరథీ శతకం' రామదాసు సాహిత్య ప్రతిభకు అద్దం పడుతుంది. ఆయన ప్రభావం తరువాతి తరాల సంగీత మహనీయులపై కూడా స్పష్టంగా కనిపించింది. త్యాగరాజస్వామి వంటి మహానుభావులు సైతం రామదాసు ను అత్యంత గౌరవంతో స్మరించారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, దాశరథీ శతకం, అజరామర రామ కీర్తనలు రామదాసు తెలుగు సమాజానికి అందించిన అమూల్యమైన వారసత్వ సంపదలు.తరాలు మారినా భక్త రామదాసు పేరు భక్తి, త్యాగం, విశ్వాసానికి పర్యాయపదంగా నిలిచిపోయింది.

సాధారణ భక్తి దేవుణ్ని స్మరిస్తుంది, అసాధారణ భక్తి దేవుణ్ని కదిలిస్తుంది. తన అచంచల విశ్వాసంతో శ్రీరాముని కరుణను సాక్షాత్కరించిన మహాభక్తుడు భద్రాచల రామదాసు మనందరికీ ప్రాతః స్మరణీయుడు.

Ln. A.G. Rama Rao
CFTRI
Manager (Tech. Sales & Serivce)
Cell: 91331 45882
91337 89410

SPCFS

SHALIVAHANA
PEST CONTROL & FUMIGATION SERVICE
Service is our motto



H.No. 1-9-634/1, Ratnavilas,
Vidyanagar, Hyderbad - 44
e_mail : ramarao.shalivahana@yahoo.com
Branches: Vizag, Vijayawada, Guntur, Kakinada

చిరస్మరణీయ మహనీయుడు తూము లక్ష్మీనరసింహదాసు



పున్నమరాజు

కలియుగంలో హరినామ సంకీర్తన ద్వారా ముక్తి సిద్ధిస్తుందనే భక్తి సంప్రదాయ సత్యాన్ని తన జీవితంలో ఆచరించి నిరూపించిన మహానుభావుడు శ్రీ రాజా తూము లక్ష్మీనరసింహదాసు. గోల్కొండ వ్యాపారి బ్రాహ్మణ వంశానికి చెందిన తూము నరసింహదాసు 1790 డిసెంబర్ 10న గుంటూరు జిల్లా పాన్నూరు ప్రాంతానికి చెందిన అప్పయ్య, వెంకమాంబ దంపతులకు జన్మించారు. చిన్ననాటనే తెలుగు, సంస్కృత సాహిత్యాలలో అఖండ పాండిత్యాన్ని, సంగీత ప్రావీణ్యాన్ని స్వంతం చేసుకున్న నరసింహదాసు శ్రీరాముపై మధురమైన కీర్తనలు రచిస్తూ నిరంతరమూ భక్తి పారవశ్యంలోనే గడిపేవారు. భద్రాచల రామదాసు కర్మలేశం అనుభవించడానికి మరలా నరసింహదాసుగా జన్మించాడని కొందరి భావన. 1809లో నరసింహదాసు లక్ష్మీబాయమ్మను వివాహం చేసుకున్నారు.


తండ్రి మరణానంతరం కొంతకాలం ప్రభుత్వ ఉద్యోగం చేసినా, అపారమైన రామభక్తి కారణంగా ఉద్యోగాన్ని విడిచిపెట్టి ఇంట్లోని పట్టాభిరామమూర్తికి నిత్యారాధనలు చేసేవారు. "భజన చేసే విధము తెలుపండి" వంటి కీర్తనలతో భక్తి మార్గాన్ని ప్రజలకు బోధించారు. కాశీ, పూరీ, కుంభకోణం, తిరువయ్యూరు క్షేత్రాలను దాసు కాలినడకన దర్శించారు. శ్రీరంగం, రామేశ్వరం తో సహా అనేక పుణ్యక్షేత్రాలను దర్శించి, తాను దర్శించిన దేవతలను పద్య కుసుమాలతో పూజించి వాగ్గేయకారుడిగా ప్రసిద్ధికెక్కారు.

ఒకసారి స్వప్నంలో శ్రీరాముడు దర్శనమిచ్చి భద్రాచలానికి రావాలని ఆదేశించగా, నిజాం ప్రభుత్వ ప్రధానమంత్రి చందూలాల్ సహకారంతో భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చేరుకున్నారు. 1832లో పాల్వంచ పరగణాకు తహసీల్దారుగా, భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన సర్వాధికారిగా నియమితులయ్యారు. అప్పటి నుంచి "శ్రీ రాజా తూము లక్ష్మీనరసింహదాసు"గా ప్రసిద్ధి పొందారు. నరసింహదాసు, అతని శిష్యుడు వరద రామదాసు తమ ఐశ్వర్య సర్వస్వాన్ని భద్రాద్రి రాముని కైంకర్యానికే వినియోగించారు. నారద తుంబురులే నరసింహ, వరద రామదాసులుగా దివి నుండి భువికి దిగివచ్చారని భక్తులు భావించారు.

భద్రాచలంలో మేలుకొలుపు నుంచి పవళింపు సేవ వరకు జరిగే దశవిధ ఉత్సవాలకు నరసింహదాసే రూపకల్పన చేశారు. ప్రజలందరూ దర్శించేందుకు శ్రీరామ కళ్యాణాన్ని తొలిసారిగా ఆరుబయట నిర్వహించిన ఘనత కూడా నరసింహదాసుగారిదే. ఆయన రచించిన కీర్తనలతో నేటికీ భద్రాచలంలో ఉత్సవాలు జరుగుతుండటం విశేషం.

స్నేహితుడు వరదరామదాసు మరణంతో తీవ్ర విషాదంలో మునిగిన దాసుగారు, భక్తులతో కలిసి రామభజనలు చేస్తూ గోదావరిలో ప్రాణత్యాగం చేశారు. భక్తి, సంగీతం, త్యాగం, రామసేవల సమ్మేళనమైన తూము నరసింహదాసు తెలుగు భక్తి సాహిత్యంలో చిరస్మరణీయ మహనీయుడు.

ఒంటిమిట్ట రామదాసు వాసుదాసు



పున్నమరాజు

భద్రాద్రి రాముడి కోసం గుడి కట్టించి రామభక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు రామదాసుగా వినుతి కెక్కిన కంచర్ల గోపన్న. అదే తరహాలో ఒంటిమిట్ట కోదండరాముని ఆలయ జీర్ణోద్ధరణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి 'ఒంటిమిట్ట రామదాసు' గా చరిత్ర కెక్కిన మహోన్నత వ్యక్తి 'వాసుదాసు' గా వినుతికెక్కిన వావిలికొలను సుబ్బారావు.

"ఆంధ్ర వాల్మీకి" బిరుదాంకితుడు వావిలికొలను సుబ్బారావు 1863, జనవరి 23 న ప్రొద్దుటూరులో బ్రాహ్మణ గోల్కొండ వ్యాపారి కుటుంబంలో వావిలికొలను రామచంద్రరావు, కనకమ్మ పుణ్య దంపతులకు జన్మించారు. రామాజ్ఞ పొంది కాలాంతరంలో 'వాసుదాస స్వామి' గా ప్రసిద్ధి కెక్కిన ఈ మహా రామభక్తుడు జీవిత ప్రారంభ దశలో హఠ యోగ సాధనలు చేసేవారు. ఒకనాడు స్వప్నంలో ఇద్దరు సోదరులు కనిపించి 'నీవు నడుస్తున్న దారి ముళ్ళ బాట, ఇటు రమ్మని' చేయి పట్టుకుని నడిపించి రాచమార్గంలో విడిచిపెట్టినట్టు కలగన్నారు. వెంఠనే హఠ యోగాన్ని విడిచిపెట్టి భక్తి యోగ మార్గంలో అడుగుపెట్టి జీవితాన్ని కృతార్థం చేసుకున్నారు.

1893-1904 మధ్యకాలంలో పదకొండేళ్లు రెవెన్యూ శాఖలోనూ, 1904-1920 మధ్య కాలంలో కందుకూరి వీరేశలింగం పంతులు తర్వాత, మద్రాస్ ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడుగానూ పనిచేశారు. ఆ రోజుల్లోనే భార్యా వియోగం కలిగింది. ఒక రోజు మిట్ట మధ్యాహ్నం ఇంటికి వస్తుంటే, ఆకలితో ఉన్న ఒకతను అన్నం పెట్టమని అడిగితే, ఇంట్లో వంట చేసేవారు లేక ఆ విషయం ఆలోచిస్తూ వెనక్కి తిరిగి చూసేసరికి ఆ వ్యక్తి కనిపించలేదట. ఇంటికి వచ్చేసరికి సిద్ధవటం తహశీల్దారు జయరామ నాయుడు 'ఒంటిమిట్ట రామాలయం లో స్వామికి నిత్య నైవేద్య దీపారాధనలు జరగటం కష్టంగా ఉంది, మీరు పూనుకుని ఆ లోటు పూరిస్తే బావుంటుంది' అని వ్రాసిన ఉత్తరం కనిపించింది. తనని అన్నం అడిగింది సాక్షాత్తూ ఆ శ్రీరామచంద్ర ప్రభువే అని అర్థం చేసుకుని, అప్పటినుంచి నెలకు 10 రూపాయలు స్వామి కైంకర్యాలకు ఒంటిమిట్ట పంపేవారు వాసుదాసు.

శ్రీరాముని దయ అపారంగా పొందిన వాసుదాసు, 24000 శ్లోకాల వాల్మీకి రామాయణాన్ని 108 సార్లు నియమనిష్టలతో పారాయణ చేసి, ఆ శ్లోకాల నిగూఢ అర్థాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకున్నారు. ఆంధ్ర భాషలో రామాయణానికి యథామూలాలు లేవని గ్రహించి, పూర్తి అర్థంతో కూడిన ప్రామాణిక రామాయణం తెలుగులో ఉండాలని భావించి, దాదాపు ఎనిమిది సంవత్సరాలు దీక్ష పూని, శ్రీమద్రామాయణాన్ని ఆంధ్రీకరించారు. ఆ తర్వాత "మందరం" పేరుతో ప్రతి శ్లోకానికి ఒక పద్యం వంతున 24000 పద్యాలు, ప్రతిపదార్థం, తాత్పర్యం, నానార్థాలు వివరణాత్మకంగా విశదీకరిస్తూ పండిత పామరులు ప్రశంసించేలా, 'నభూతో నభవిష్యతి' అన్న చందాన ఒక విజ్ఞాన సర్వస్వాన్ని తెలుగు సాహితీ లోకానికి అందించారు.

'మందరం' సంపూర్ణ రామాయణాన్ని 1934 జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి నాడు క్రిక్కిరిసిన భక్తుల సమక్షంలో ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి పాద పద్మాలకు తన ఫౌంటెన్ కలం తో పాటు సమర్పించారు.బళ్ళారి రాఘవ అధ్యక్షతన జరిగిన ఆ నాటి సభలో మహా

పండితులు ఆయనకు "ఆంధ్ర వాల్మీకి" అని బిరుదు ప్రదానం చేశారు.

ఒంటిమిట్టలోని రామాలయానికి దాతలు ఇచ్చిన వందలాది ఎకరాలు అన్యాక్రాంతం కాగా, రామునికి నైవేద్యం కరవైన స్థితి దాపురించినపుడు జీర్ణ దశకు చేరుకున్న కోదండ రామాలయ పునరుద్ధరణకు కంకణం కట్టుకుని, టెంకాయ చిప్పను చేత పట్టుకుని,ఆంధ్ర దేశంలోని ఊరూరా తిరిగి బిచ్చమెత్తి, ఆ ధనంతో రామాలయాన్ని పునరుద్ధరించిన తపోధనుడు వాసుదాసు. 'శ్రీరామ భిక్షాం దేహి' అంటూ ఎలుగెత్తి ఎండనక, వాననక కాలినడకన తిరిగి దానంగా పొందిన ధనాన్ని తన చేత్తో కూడా తాకకుండా అంతా శ్రీ రామ కైంకర్యానికే సమర్పించిన నిజ భక్తుడు వాసుదాసు.

"ఆంధ్రవాల్మీకి హస్తంబునందు నిలిచి రూప్యములు వేనవేలుగా ప్రోగుచేసి దమ్మిడైనను వానిలో దాచుకొనక ధరణిజాపతికర్పించి ధన్యవైతి కర్మగుణపణిముల కుప్ప! టెంకాయచిప్ప! "

ఇలాంటి వంద పద్యాలతో టెంకాయ చిప్ప శతకాన్ని రచించి రాముడికి సమర్పించారు.

విరాళాల ద్వారా సేకరించిన నిధితో 1923 లో మొదలుపెట్టి దాదాపు నాలుగు సంవత్సరాల పాటు ఆలయ విమాన గోపుర పునరుద్ధరణ, నూతన రథం ఏర్పాటుతో సహా అనేక పునర్నిర్మాణం పనులు చేయించిన రామభక్త శిఖామణి వాసుదాసు.108 కాసుల మాల, మంగళ సూత్రాల హారం, ఉత్సవ మూర్తులకు బంగారు కిరీటాలు, వెండి ఆభరణాలు చేయించి స్వామికి అర్పించారు. ఒంటిమిట్టలో ఒక భవనాన్ని, కడపలో తన నివాసాన్ని, మద్రాసు తిరువళిక్కేణిలోని శ్రీరామ జయమందిరాన్ని ఒంటిమిట్ట కోదండరామునికి అర్పించి "ఒంటిమిట్ట రామదాసు"గా చరిత్రలో నిలిచిపోయారు వాసుదాసు.

పదవీ విరమణ చేసిన అనంతరం, తన జీవితమంతా ఆధ్యాత్మిక మార్గంలోనే గడిపారాయన. భోగమయ జీవితాన్ని త్యజించి, గోచీ ధరించి రాముని కోసం ఒంటిమిట్టలో ఏళ్ల తరబడి తపస్సు చేశారు. కొందరు స్వార్థపరులు ఆయనను అవమానించి, ఊరిలో నిలువలేని పరిస్థితి కల్పిస్తే, తెనాలి దగ్గర అంగలకుదురులో కోదండ రామ సేవక ధర్మ సమాజం స్థాపించి అక్కడే జీవనం గడిపేవారు.

రామానుగ్రహంతో అసమాన పాండిత్యాన్ని స్వంతం చేసుకుని, "సంపూర్ణ రామాయణం"తో పాటు "శ్రీకృష్ణ లీలామృతము", "ద్విపద భగవద్గీత", "సులభ వ్యాకరణము", "శ్రీ రామనుతి", "గాయత్రీ రామాయణం", "పోతన నికేతన చర్చ", "ఆంధ్ర విజయము", "శ్రీరామావతార తత్వములు" వంటి ఎన్నో లెక్కకు మిక్కిలిగా రచనలు చేసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. రామ సేవలో తన యావత్ జీవితాన్ని ధార పోసిన వాసుదాసు 1936, ఆగస్ట్ 1 వ తేదీన శ్రీరాముని చెంతకు చేరుకున్నారు.


తెనాలి సమీపంలోని అంగలకుదురులో వాసుదాసాశ్రమంలో వాసుదాసు మొదలుపెట్టిన గురుపరంపర నేటికీ కొనసాగుతోంది. వాసుదాసు ఉపయోగించిన వస్తువులు, రామ సేవకి ఉపయోగించిన టెంకాయచిప్ప ఇక్కడ దర్శించవచ్చు. వాసుదాసు రచనలు కూడా ఇక్కడ లభ్యమవుతాయి.వాసుదాసు జీవించి ఉన్న కాలంలో స్వయంగా వాసుదాసు సంపాదకత్వంలో వెలువడిన "భక్తి సంజీవని" ఆధ్యాత్మిక మాస పత్రిక నేటికీ అంగలకుదురు నుంచి నిరాటంకంగా వెలువడుతుండడం హర్షణీయం.

కాలం మారింది. నేటి తరానికి వాసుదాసు ఎవరో కూడా తెలియని పరిస్థితి గోచరిస్తోంది. ఒంటిమిట్ట దేవాలయ పునరుద్ధరణకు సర్వస్వం త్యాగం చేసి ఈనాటికీ దర్శనీయంగా దిద్దితీర్చిన వాసుదాసు త్యాగాన్ని, అసమాన పాండితీ ప్రకర్షతో అగణితంగా వాసుదాసు సృజించిన సాహిత్యాన్ని గుర్తు చేసుకునేవారే కరువయ్యారు. రామసేవలో తన జీవితాన్ని కృతార్థం చేసుకున్న వాసుదాసు జీవితాన్ని పాఠ్యాంశంగా ఉంచడంలోనూ, ఆయన తెలుగు జాతికి అందించిన వాఙ్మయాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడంలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించవలసిన పాత్ర ఎంతైనా ఉంది.

గానకళా కిరీటి మునుగంటి

మునుగంటి వెంకటరావు

పార్థివనామ సంవత్సరంలో 25/3/1925 న మునుగంటి వెంకటరావు, సుభద్రమ్మ దంపతులకు మునుగంటి శ్రీరామమూర్తి కాకినాడలో జన్మించారు. మునుగంటి శ్రీరామమూర్తి వంశీయులందరూ కర్ణాటక సంగీత రంగాన దిగ్గజులైన విద్వాంసులు. తాతగారు శ్రీరాములు పంతులుగారు త్యాగరాజ పరంపరకు చెందిన వారు. తండ్రి వెంకటరావు పంతులు 'గాయక సామ్రాట్' బిరుదాంకితులు. ఓలేటి, సీత-అనసూయ, శంకరశాస్త్రి, తారకం, బుచ్చన్న శాస్త్రి వీరి శిష్యులలో కొందరు.



శ్రీరామమూర్తి తన కళాశాల రోజులలోనే 'అరుణ' అనే లిఖిత పత్రిక నడిపారు.మన వారే అయిన ఆవంత్స సోమసుందర్ కూడా ఇందులో తొలి కవితలు వెలయించారు. స్వాతంత్ర్యానికి పూర్వం జిల్లా స్టూడెంట్ కాంగ్రెస్ అధ్యక్షులు గా పనిచేశారు. ఈనాటి నాయకుల్లో చాల మంది ఆనాడు మునుగంటి వారికి వాలంటీర్లు. గాంధీ మహాశయుని యాత్రలో భాగంగా విశాఖ వరకు వారికి రక్షణగా ప్రయాణించారు.

మునుగంటి సంఘసేవాతత్పరత బలీయమైనది. తన ఇరవైయ్యవయేట "సంగీతవిద్వత్సభ "అనే నెలవారీ సభను ఏర్పాటు చేసి 70 సంవత్సరాలు సంస్థాపక కార్యదర్శిగా సేవలందించారు. సంఘ సేవలో భాగంగా అప్పటి పేరొందిన ఎమ్మెల్యే సి.వి.కె.రావు ప్రోద్బలంతో పల్లె ప్రజల వార్డులో కౌన్సిలర్ గా ఎన్నికయి అపారమైన సేవచేశారు.ఆ వార్డులలోని జనం న్యాయంకోసం, తీర్పు కోసం మునుగంటివారినే నమ్మేవారు. కాకినాడలో గోల్కొండ వ్యాపారి సంక్షేమ సంఘ స్థాపనకోసం, సేవల విస్తరణ కోసం, సంఘీయుల ఆర్థిక సమస్యలను తీర్చడం కోసం ఎంతో కృషి చేశారు, లబ్ధప్రతిష్టలను గుర్తించి సన్మానించి అనేక సాంకృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వీరు ప్రారంభించిన సేవల స్ఫూర్తితో దేశంలో అనేక చోట్ల ప్రాంతీయ సంఘాలు సేవలు ప్రారంభించాయి. వీరు నిర్వహించిన వివాహ వేదికల వల్ల సంఖ్యాపరంగా చెప్పదగ్గ వివాహాలు అయ్యాయి. సభ్యులు బాధ్యత పడి వివాహాలు కుదిర్చిన సందర్భాలూ వున్నాయి.

1962 లో సంగీత కళా ప్రోత్సాహం కోసం దేశంలోనే తొలిసారిగా 'గానకళ' అనే మాసపత్రికను ప్రారంభించి తన చరమ దశవరకు నడిపారు. నేటికీ అది ప్రచురితమవుతోంది. ఆయన స్థాపించిన ఉచిత సంగీత పాఠశాలతో కూడిన సంగీత సభ 'శ్రీరామ సమాజం' 132వ సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ఆకాశవాణి విజయవాడ,విశాఖ కేంద్రాలలో వారు లోకల్ ఆడిషన్ బోర్డ్ మెంబరు గా సేవలందించారు. రేట్ పేయర్స్ అసోసయేషన్,రైల్వే పాసింజర్స్ అసోసియేషన్, ప్రెస్ క్లబ్,మహర్షి సాంబమూర్తి వికలాంగ సంక్షేమ సంస్థ వంటి సంస్థల స్థాపనలో మునుగంటి సహకారం అందించారు. కాకినాడ-చెన్నై "సర్కార్ ఎక్స్ ప్రెస్" రైలును పాత్రికేయులు ఎస్.ఎస్.కృష్ణాజీ తో పాటు ప్రారంభించారు. బహుళ ప్రజాదరణ పొందిన వారిరచన 'జీవన యానం' పద్మవిభూషణ్ శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ చేతుల మీదుగా హైదరాబాద్ లోనే ఓ భవ్య సమారోహంలో ఆవిష్కృతమైంది.

వయోభారం మీద పడినా మనోబలంతో ముందుకు నడచిన మునుగంటి తన 90 వ యేట జనవరినెల పన్నెండున 2015 లో అనాయాస మరణం పొందారు.2025 ఏప్రియల్ నెల 4,5,6 తారీకులలో మూడురోజుల పాటు కాకినాడ లో వారి శతజయంతిని కుమారులు ఘనంగా నిర్వహించగా సంగీత లోకం ఘన నివాళి అర్పించింది.



ధ్వన్యాలోక జ్యోతి సీత-సత్యవతి

-అవసరాల వేంకటరావు

పున్నమరాజు సీత, సత్యవతి అన్నదమ్ముల బిడ్డలు. పున్నమరాజు దాసయ్యపంతులు-సత్యవతి దంపతుల పుత్రిక సీత. పున్నమరాజు రాఘవరావు-రామచంద్రం దంపతుల పుత్రిక సత్యవతి. వివాహాల అనంతరం ఇద్దరూ 'అవసరాల సీత-సత్యవతి' గా మారారు. సంగీతం వీరిద్దరినీ సన్నిహితుల్ని చేసింది

అనేకమంది ఉద్దండులూ, నిబద్ధత కలిగిన గురువుల వద్ద సంగీత సాధన చేశారు. శ్రీ వింజమూరి సత్యనారాయణ గారు వీరి చివరి గురువు. ఈయన కుటుంబ కారణాల రీత్యా ఉత్తర ప్రాంతాలకి వెళ్లిపోయారు. వారు వెళ్ళే ముందు, వీరికి దాదాపు రెండు సంవత్సరాలు ప్రత్యేక సంగీత శిక్షణ ఇచ్చారు. అందులో భాగంగా, లలిత సంగీతం లో పాటకు బాణీ కట్టడం, సాహిత్యాన్ని బట్టి స్వరాన్ని సమకూర్చడం, పాట అందంగా తయారుకావడానికి కావలసిన ఇతర ప్రత్యేకతలను కూర్చడం నేర్పించారు.

వీరు సంగీత ప్రస్థానం వారి ఎనిమిదవ ఏట మొదలై, పన్నెండవ ఏట 'ఆకాశవాణి' విజయవాడ కేంద్రం లో ఆడిషన్ ఎంపిక కావడంతో వడి పెరిగింది. నిబంధనల ప్రకారం ఆడిషన్ కు కావలసిన కనీస వయస్సు పదహారు సంవత్సరాలు. కానీ, వీరి పాట విని, అప్పటి విజయవాడ కేంద్రం ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, స్టేషన్ డైరెక్టర్ శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు గార్లు వీరికి ప్రత్యేక అర్హత ఇచ్చి ఎంపిక చేశారు.

అక్కడ నుండి ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి నెలకు కనీసం రెండుసార్లు లలిత సంగీతం లైవ్ లో పాడేవారు. అనేకసార్లు జాతీయ కార్యక్రమాలకి ఢిల్లీ వెళ్ళేవారు. తరువాత ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం ప్రారంభం చేయడంతో అక్కడనించి పాడేవారు.

విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో పాడుతున్న రోజులలో వారికి అనేక అవకాశాలు వచ్చాయి. అందులో ముఖ్యమైనవి, ఆకాశవాణి స్టేషన్ ఆర్టిస్ట్ గా ఎంపిక, 'ఏ' గ్రేడ్ కళాకారులుగా ఎంపిక, విజయవాడ సంగీత కళాశాలలో అధ్యాపకులుగా ఎంపిక. కుటుంబ బాధ్యతలు, పిల్లల భవిష్యత్తుకు పెద్దపీట వేసి ఆ అవకాశాల్ని వదులుకున్నారు. వారి సంగీతజ్ఞానాన్ని పిల్లలు అందిపుచ్చుకున్నారు. సీత గారి రెండవ కుమారుడు శేషగిరిరావు, సత్యవతిగారి రెండవ కుమార్తె పొనుగుపాటి లక్ష్మి, రెండవ కుమారుడు అవసరాల రాఘవరావు, సంగీతంలో ప్రావీణ్యం సంపాదించిన ఆకాశవాణి కళాకారులు. పొనుగుపాటి లక్ష్మి సంగీత గురువుగా, రాఘవరావు గాయకుడిగా సంగీత సేవ కొనసాగిస్తున్నారు.

పన్నెండవ ఏటనే ప్రారంభమైన సీత-సత్యవతిల సంగీత ప్రస్థానం దాదాపు నలభై ఆరు సంవత్సరాలు నిరాటంకంగా సాగింది. అనారోగ్య కారణాల రీత్యా సంగీతానికి దూరమైన వారివురూ స్వర్గస్తులయ్యారు.



బహుముఖ కళాతృష్ణ

భానుమతి - రామకృష్ణ

- డా. బచ్చు ఎన్ వి పార్థసారథి

తెలుగు చలనచిత్ర చరిత్రలో తమ జీవితాన్నే ఒక సృజనాత్మక ఉద్యమంగా మలచి తరతరాలకు మార్గ దర్శకులైన కళాకారులు భానుమతి-రామకృష్ణ దంపతులు. ఒకరు కళకు ప్రతిరూపం అయితే, మరొకరు ఆ కళకు బలమైన పునాది. ఒకరు తెరపై వెలుగులు విరజిమ్మితే, మరొకరు తెరవెనుక ఆ వెలుగులకు దారిచూపిన నిర్మాత.

1925 సెప్టెంబర్ 7 న జన్మించిన భానుమతి, 1939 లో 'వరవిక్రయం' చిత్రంతో తెలుగు సినీరంగంలో అడుగుపెట్టారు. బాల్యవివాహం వంటి సామాజిక సమస్యను ప్రతిబింబించే కాళింది పాత్రలో ఆమె నటన అప్పుడే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆ తరువాత వెనుదిరిగి చూడాల్సిన అవసరం ఆమెకు రాలేదు.నటిగా, గాయనిగా, సంగీత దర్శకురాలిగా, రచయిత్రిగా, నిర్మాతగా, దర్శకురాలిగా, విద్యావేత్తగా భానుమతి అసాధారణ ప్రతిభ కలిగిన బహుముఖ ప్రజ్ఞా ప్రభాసి. కర్ణాటక, హిందుస్తానీ సంగీతాల్లో సమాన పాండిత్యం సంపాదించి, తన గానంతో లక్షలాది మంది హృదయాలను గెలుచుకున్నారు. మద్రాస్ ప్రభుత్వ సంగీత కళాశాలకు ప్రిన్సిపాల్, డైరెక్టర్‌గా సేవలందించడం ఆమె సంగీత నైపుణ్యానికి నిదర్శనం.

1953 లో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఏకకాలంలో నిర్మితమైన 'చండీరాణి' చిత్రం ద్వారా సినీ చరిత్రలో తొలి మహిళా దర్శకురాలిగా నిలిచారు. కథారచన, ద్విపాత్రాభినయం, మూడు భాషల్లో పాటలు పాడడం వంటి అన్ని బాధ్యతలను ఏకకాలంలో సమర్థంగా నిర్వహించడం భారతీయ సినీ చరిత్రలోనే అరుదైన ఘట్టం.

సాహిత్యరంగంలోనూ భానుమతి తనదైన ముద్ర వేశారు. ఆమె ఆత్మకథ 'నాలో నేను' తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం పొందింది. 'అత్తగారి కథలు' వంటి రచనలు ఆమె హాస్యచతురతను, లోకానుభవాన్ని ప్రతిబింబిస్తాయి. సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీలతో అనుబంధం కలిగి సాహిత్య,సాంస్కృతిక రంగాలకు సేవలందించారు.

పద్మశ్రీ, పద్మభూషణ్, రఘుపతి వెంకయ్య అవార్డు వంటి గౌరవాలు భానుమతి ప్రతిభకు లభించిన అధికారిక గుర్తింపులు మాత్రమే. నిజమైన గౌరవం ఆమె సృష్టించిన కళా వారసత్వం. నేటికీ ఆమె పాటలు వినిపిస్తాయి, ఆమె పాత్రలు గుర్తుకు వస్తాయి, ఆమె రచనలు చదివిస్తాయి.

ఈ మహనీయురాలి వెనుక నిలిచిన నిశ్శబ్ద శక్తి పలువాయి రామకృష్ణ. 1918 అక్టోబర్ 12 న జన్మించిన ఆయన, దర్శకుడిగా, నిర్మాతగా, నిర్వాహకుడిగా తెలుగు సినీరంగానికి విలువైన సేవలందించారు. 1943 లో భానుమతిని ప్రేమ వివాహం చేసుకున్న రామకృష్ణ జీవితాంతం ఆమె సృజనాత్మక ప్రయాణానికి అండగా నిలిచారు. 1947లో భర్త రామకృష్ణతో కలిసి, కుమారుడు భరణి పేరుతో 'భరణి ఫిలిమ్స్' ను స్థాపించడం భానుమతి జీవితంలో మరో కీలక ఘట్టం. 1950 లో వీరు ప్రారంభించిన భరణి స్టూడియోస్ దక్షిణ భారత సినీ నిర్మాణ రంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది.

రామకృష్ణ రూపొందించిన 'చక్రపాణి', 'విప్రనారాయణ', 'బాటసారి', 'గృహలక్ష్మి' వంటి చిత్రాలు సాంకేతిక నాణ్యతకు, ఉత్తమ విలువలకు ప్రతీకలుగా తెలుగు సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. అక్కినేని నాగేశ్వరరావు, నందమూరి తారక రామారావు, జగ్గయ్య వంటి మహానటుల చిత్రాలకు ప్రారంభ దశలోనే దర్శకత్వం వహించిన ఘనత రామకృష్ణ గారిది.

భానుమతి-రామకృష్ణ దంపతుల భాగస్వామ్యం కళాత్మక సమన్వయానికి అపూర్వ ఉదాహరణ. ఒకరి ప్రతిభను మరొకరు గౌరవిస్తూ, ప్రోత్సహిస్తూ, కలిసి ఒక సృజనాత్మక సామ్రాజ్యాన్ని నిర్మించారు. వ్యక్తిగత విజయాలను దాటి సంప్రదాయాన్ని, స్ఫూర్తిని ముందుతరాలకు అందించారు. ఏదో ఒక రంగంలో విజయం సాధించడం గొప్ప విషయం, కానీ అనేక రంగాల్లో శిఖరాగ్రాలను అధిరోహించిన భానుమతి - రామకృష్ణల బహుముఖ కళా తృష్ణ భావి తరాలకు స్ఫూర్తి దీప్తి.



ఆయన కలం వజ్రాయుధం

-పున్నమరాజు

ఆయన అక్షరం ఆవేదనను పలికించింది, ఆయన కవిత్వం అన్యాయంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది, ఆయన జీవితం సాహిత్యం సమాజానికి ఎలా సేవ చేయాలో చూపించింది. కవిత్వాన్ని కేవలం భావవ్యక్తీకరణ సాధనంగా కాకుండా, సామాజిక మార్పుకు ఆయుధంగా మలిచిన ఆ కవి ఆవంత్స సోమసుందర్!

ఆవంత్స సోమసుందర్ 1924 నవంబర్ 18 న తూర్పు గోదావరి జిల్లాలోని శంఖవరం గ్రామంలో కాళ్ళూరి సూర్యప్రకాశరావు, వెంకాయమ్మ దంపతులకు జన్మించారు. ఆయన తన పినతల్లి ఆవంత్స వెంకాయమ్మకు దత్తతగా వెళ్లడంతో కాళ్ళూరి అనే ఇంటిపేరు ఆవంత్సగా మారింది. చిన్న వయస్సులోనే పోతన భాగవతం, కృష్ణశతకం వంటి గ్రంథాలను అభ్యసించి సాహిత్యాభిరుచిని పెంపొందించుకున్నారు. పిఠాపురంలో విద్యనభ్యసించి, కాకినాడ పి.ఆర్. కళాశాలలో ఉన్నత విద్య పూర్తిచేశారు. యువకుడిగా భారత స్వాతంత్ర్యోద్యమంలో, 1942 "క్విట్ ఇండియా" ఉద్యమంలో పాల్గొన్నారు. అనంతరం కమ్యూనిస్టు ఉద్యమానికి ఆకర్షితులై ప్రజా సమస్యలపై పోరాటాల్లో చురుగ్గా పాల్గొని, జైలు జీవితం కూడా అనుభవించారు. ఈ అనుభవాలే ఆయన సాహిత్యానికి సామాజిక స్పృహను, పోరాట పటిమను అందించాయి.

ఆవంత్స సోమసుందర్ రచనలలో అత్యంత ప్రసిద్ధి చెందినది "వజ్రాయుధం". "శ్రీ శ్రీ మహాప్రస్థానం" తర్వాత తెలుగు అభ్యుదయ కవిత్వంలో విశేష ప్రాధాన్యం పొందిన గ్రంథాలలో ఒకటిగా విమర్శకులు పేర్కొనే "'వజ్రాయుధం" ద్వారా తెలంగాణ సాయుధ పోరాటం, నిజాం నిరంకుశ పాలన, సామాజిక అసమానతలు వంటి అంశాలపై ఘాటైన స్వరం వినిపించారు. సోమసుందర్ కేవలం కవి మాత్రమే కాదు. కథకుడు, నవలా రచయిత, నాటకకర్త, విమర్శకుడు, అనువాదకుడు, సంపాదకుడు కూడా. ఆరు దశాబ్దాలకు పైగా సాగిన సాహిత్య జీవితంలో వందకు పైగా గ్రంథాలను రచించారు. "కాహళి", "రక్తాక్షి", "గోదావరి జలప్రళయం" వంటి రచనలు ఆయన సృజనాత్మక వైవిధ్యానికి నిదర్శనాలు.

సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు, రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారం, గౌరవ డాక్టరేట్, కళారత్న పురస్కారం, ఎన్టీఆర్ జాతీయ సాహితీ పురస్కారం వంటివి సోమసుందర్ సాహిత్య సేవలకు లభించిన పురస్కారాల్లో కొన్ని.

తనకు నచ్చిన మంచి రచనలను ప్రోత్సహించడంలోను, సమాజానికి హాని చేసే భావజాలాలను విమర్శించడంలోను సోమసుందర్ ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు. అనేకమంది యువ రచయితలను ప్రోత్సహించి, వారి రచనలను ప్రచురించేందుకు కృషి చేశారు. ప్రజల కోసం అక్షరాలను అస్త్రాలుగా మలిచిన ఆ అక్షర యోధుడు 2016 ఆగస్టు 12 న పరమపదించారు. ఆయన భౌతికంగా దూరమైనా, ఆయన అక్షరాలు ఇంకా ప్రజల మధ్య జీవిస్తూనే ఉన్నాయి.





బాలల ప్రపంచానికి వెలుగునిచ్చిన జ్ఞాన దంపతి

రేడియో అన్నయ్య రేడియో అక్కయ్య

పున్నమరాజు

ఆంధ్రప్రదేశ్‌లో బాలల సాహిత్యం, రేడియో కార్యక్రమాలు, బాలల సంఘాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన జంట న్యాయపతి రాఘవరావు, న్యాయపతి కామేశ్వరి. రేడియో అభిమానులు ప్రేమగా "రేడియో అన్నయ్య – రేడియో అక్కయ్య" అని పిలుచుకునే ఈ దంపతి జీవితం తెలుగు బాలల సాంస్కృతిక వికాసానికి అంకితమైన ఒక ఉద్యమం.

న్యాయపతి రాఘవరావు గారు 1905 ఏప్రిల్ 13న ఒరిస్సాలోని బరంపురంలో జన్మించారు. ఆయన తండ్రి న్యాయపతి రామానుజస్వామి ప్రముఖ న్యాయవాది. బాల్యం నుంచే కథలు చెప్పడం, నటించడం, పిల్లలతో మమేకమవడం ఆయనకు ఇష్టం. పాఠశాలలో వక్తృత్వ పోటీల్లో, కథల పోటీల్లో ఎప్పుడూ ప్రథమ బహుమతులు సాధించేవారు.

కామేశ్వరి గారు 1908లో విజయనగరంలో జన్మించారు. ఆమె తండ్రి జగన్నాధదాసు. పండితుల కుటుంబంలో పుట్టిన ఆమె ప్రాథమిక విద్య అనంతరం విశాఖపట్నంలోని క్వీన్ మేరీ బాలికల ఉన్నత పాఠశాలలో చదివి, 1932లో మహారాజా కళాశాల నుండి బి.ఎ. డిగ్రీ పూర్తి చేశారు. ఆ కాలంలో డిగ్రీ పొందిన తొలి మహిళగా తెలుగు మహిళా విద్యా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచారు.

1934లో వీరి వివాహం జరిగింది. కామేశ్వరి గారు మద్రాసులోని వెల్లింగ్టన్ టీచర్ ట్రైనింగ్ కాలేజీలో ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేశారు. రాఘవరావు గారు 'ది హిందూ' పత్రికలో విలేఖరిగా పనిచేసి, తరువాత ఆకాశవాణిలో చేరారు. ఇద్దరి అభిప్రాయాలు, ఆసక్తులు మమేకమవడంతో వీరి జీవితం ఒక సృజనాత్మక యాత్రగా మారింది.

1933లో దుర్గాబాయి దేశముఖ్ ఆధ్వర్యంలో మద్రాసు రేడియోలో పిల్లల కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆ కార్యక్రమాల నిర్వహణ బాధ్యత రాఘవరావు, కామేశ్వరి దంపతులకు అప్పగించబడింది. తెలుగు పిల్లల కోసం ప్రతి ఆదివారం ప్రసారమయ్యేలా వీరు ప్రారంభించిన "ఆటవిడుపు" అనే కార్యక్రమం అపారమైన ఆదరణ పొందింది. "రారండోయ్ రారండోయ్ పిల్లల్లారా రారండోయ్.." అనే పిలుపుతో రేడియో అన్నయ్య పిల్లల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. కామేశ్వరి గారు ఆయనకు అండగా నిలిచి, రేడియో అక్కయ్యగా ప్రసిద్ధి చెందారు.

ఈ జంట రేడియోను ఉద్యోగంగా కాకుండా ఒక ఉద్యమంగా భావించారు. పిల్లల సృజనాత్మకతను పెంపొందించేందుకు "బాలానందం" అనే కార్యక్రమం ప్రారంభించడంతో పాటు, 1940లో మద్రాసులో "బాలానంద సంఘం" అనే సంస్థను స్థాపించారు. 1956లో హైదరాబాదులో బాలానంద సంఘం శాఖ కూడా ప్రారంభమైంది.

రేడియో అన్నయ్య సృష్టించిన పాత్రల్లో మొద్దబ్బాయి, పొట్టిబావ, చిట్టిమరదలు, దొడ్డమ్మ వంటి పాత్రలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయన రచించిన దాదాపు పన్నెండు వందలకు పైగా హాస్య, గమ్మత్తు, చిట్టి నాటికలను పిల్లలతో ప్రదర్శింపజేశారు. ఆయన వ్రాసిన "బూరెల మూకుడు", "కొంటె కిష్టయ్య", "పిల్లలకే స్వరాజ్యం వస్తే", "చీమ కథ", "ఏనుగొచ్చిందేనుగు", "బడి గంట", "మడతకుర్చీ", "రామూ సోమూ", "పిల్లల దొంగ" వంటి నాటికలు తెలుగు బాల సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచాయి.



రాఘవరావు గారు పిల్లల కోసం "బాల" పత్రికను 1945లో ప్రారంభించారు. అంతవరకు పిల్లలకంటూ ప్రత్యేక పత్రిక లేకపోవడంతో ఇది ఒక కొత్త దారిని చూపింది. ఈ పత్రిక ద్వారా ఆయన బాల సాహిత్యంలో అనేక ప్రయోగాలు చేశారు. కామేశ్వరి గారు గ్రామీణ మహిళల కోసం 50 మహిళా సంఘాలను ప్రారంభించి, మహిళా విద్యా, సామాజిక చైతన్యానికి దారి చూపించారు. వీరిద్దరూ కలిసి బాలానంద సంఘాన్ని బలపరిచారు.

వీరు స్థాపించిన బాలానంద సంఘం ఆధారంగా తరువాత జవహర్ బాలభవన్ (1966), ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ (1976) వంటి సంస్థలు ఏర్పడ్డాయి. సంగీతం, నాట్యం, నాటకం, మేజిక్, హిప్నాటిజం వంటి రంగాల్లో శిక్షణ ఇచ్చి వేలాది పిల్లలకు వేదిక కల్పించారు.

సంతానం లేకపోయినా, తమ ఆస్తిని తెలుగు బాలబాలికలకే ధారాదత్తం చేసి, బాలల కళాకౌశలానికి ప్రోత్సాహం అందించే వేదికగా ప్రభుత్వ బాలల అకాడమీ రూపకల్పనకు మార్గం చూపారు. 'పిల్లల ఆటపాటలకు, సహజమైన కళాకౌశలానికి వేదిక ఉండాలి' అనే వీరి సదాశయం నేటికీ ఆ సంస్థల ద్వారా నెరవేరుతోంది.

ఈ దంపతుల కృషి వల్ల బాలల ఆటపాటలు, సృజనాత్మకత, విద్యా వికాసం కొత్త దారులు చూసింది. రేడియోలో ప్రారంభమైన వారి స్వరం, బాల పత్రిక ద్వారా విస్తరించిన వారి ఆలోచనలు, బాలానంద సంఘాల ద్వారా నిర్మించిన వేదికలు ఇవన్నీ కలసి తెలుగు బాలల భవిష్యత్తుకు వెలుగునిచ్చిన శాశ్వత జ్యోతి అయ్యాయి.

రేడియో అక్కయ్య కామేశ్వరి గారు 1980 అక్టోబరు 23న, రేడియో అన్నయ్య రాఘవరావు గారు 1984 ఫిబ్రవరి 24న ఆకాశవాణిలో లీనమయ్యారు.

మంగు - వద్దిరాజు - పొణుగుపాటి
గోల్కొండ వ్యాపారుల వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్
విశాఖపట్నం (రిజిస్టర్డ్ నెం. 27/19)

శుభాకాంక్షలు



చైర్ పర్సన్స్

శ్రీ మంగు శేషగిరిరావు, రిటైర్డ్ ఆర్డీవో

శ్రీమతి మంగు సుశీల

10-122, సాయి దుర్గానగర్, ఆర్.ఆర్.వి.పురం,

విశాఖపట్నం, ఫోన్: 89783 73338

హాస్యపు హరివిల్లుకి హేతువాద రంగులద్దిన అక్షరశిల్పి - అవసరాల



పున్నమరాజు

తెలుగు కథా, నవలా సాహిత్యంలో నవ్విస్తూ ఆలోచింపజేసిన రచయితలు కొందరే. ఆ అరుదైన కోవకు చెందిన సాహితీవేత్త అవసరాల రామకృష్ణారావు. హాస్యాన్ని హేతువాదానికి వారధిగా, చమత్కారాన్ని చైతన్యానికి సారథిగా మలిచిన రచయితగా ఆయన విశిష్ట గుర్తింపు పొందారు. అవసరాల రచనలు పాఠకుల పెదవులపై చిరునవ్వులు పూయిస్తూనే, మనసుల్లో అనేక ప్రశ్నలను రేకెత్తించి ఆలోచనలకు పదును పెడతాయి.

1931 డిసెంబరు 21న చెన్నైలో జన్మించిన రామకృష్ణారావు గారి మూలాలు తూర్పుగోదావరి జిల్లా తునితో ముడిపడి ఉన్నాయి. డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించిన తండ్రి అవసరాల జగన్నాథరావు పంతులుగారు సాహితీ ప్రియులు. రామకృష్ణారావు గారి విద్యాభ్యాస అనంతరం తునిలోని ఎస్.ఆర్. ఉన్నత పాఠశాలలో గణితం, సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేశారు. తరువాత ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఏ. పూర్తి చేసి, ఒడిశాలో ఇంగ్లీషు రీడర్‌గా, విశాఖపట్నంలో ఇంగ్లీషు లెక్చరర్‌గా సేవలందించారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ప్రముఖ రచయిత జార్జ్ ఆర్వెల్‌పై పీహెచ్.డి. సాధించారు.

రచయితగా ఆయన ప్రయాణం ఎంతో చిన్న వయస్సులోనే ప్రారంభమైంది. 1947లో, కేవలం పదహారేళ్ల వయస్సులో, చందమామ పత్రిక తొలి సంచికకు "పొట్టి పిచిక కథ"ను పంపడం ద్వారా సాహిత్య రంగంలో అడుగుపెట్టారు. ఆ చిన్న అడుగు తరువాతి ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగిన మహా సాహిత్య యాత్రగా మారింది. ఆయన రచనా ప్రస్థానంలో 600 కు పైగా కథలు, 15 నవలలు, నాలుగు బాలల నవలలు రచించారు. కథ, నవల, నాటిక, గేయం, వ్యాసం, విజ్ఞాన రచన, హాస్యరచన ఇలా అన్ని ప్రక్రియల్లోనూ తనదైన ముద్ర వేశారు. ఆయన రచనల్లో కనిపించే చమత్కారం, విచిత్ర పదప్రయోగం, హేతుబద్ధమైన ఆలోచన పాఠకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

స్త్రీ విద్య, స్త్రీ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం వంటి అంశాలపై ఆయనకు ప్రత్యేక ఆసక్తి ఉండేది. సమాజంలో మహిళల స్థానం గురించి లోతైన ఆలోచనలను తన రచనల ద్వారా వ్యక్తం చేశారు. ఈ దృక్పథానికి ప్రతిబింబమే ఆయన ప్రసిద్ధ నవల "సంపెంగలూ-సన్నజాజులూ". స్త్రీ విముక్తి అవసరాన్ని చక్కగా ప్రతిపాదించిన ఈ నవల ఆయనకు విశేష ఖ్యాతిని తెచ్చిపెట్టింది.అవసరాల వారి రచనలు కేవలం వినోదానికి పరిమితం కాలేదు. మూఢనమ్మకాలను ప్రశ్నిస్తూ, అంధ విశ్వాసాలకు బదులుగా హేతువాదాన్ని ప్రోత్సహించాయి.

ఆయన స్వయంగా తన వ్యక్తిత్వాన్ని నాలుగు పంక్తుల్లో ఇలా ఆవిష్కరించారు:

In teaching? Non-stop fun!
In writing? Evergreen pun!
Even at seventy-one
I enjoy being two-in-one!

ఆయన రచించిన గ్రంథాలలో "మనం మనుష్యులం", "సహజీవన సౌభాగ్యం," "ఇంకానా అంతరాలు?", "అడుగో మావయ్య" "ఆ వెనకే మేరీ", "సంపెంగలూ-సన్నజాజులూ", "మేం చేసిన తప్పు మీరూ చేస్తారా?", "అది ప్రశ్న-ఇది జవాబు", "హెడ్‌మిస్ట్రెస్ హేమలత", "పేకముక్కలు", "అర్థమున్న కథలు", "రామచిలుక", "మోహనరాగం", "గణిత విశారద", "కేటూ-డూప్లికేటూ", "అంగ్రేజీ మేడీజీ" వంటి రచనలు ప్రత్యేకంగా చెప్పుకోదగ్గవి.

పిల్లల్లో తార్కిక ఆలోచన పెంపొందించాలనే ఉద్దేశంతో ఆయన "మేథ-మీ-ట్రిక్స్" (మీథ్‌ష్టవ-ఎవ-ీతీఅఎనం) పేరుతో "బాలజ్యోతి" పత్రికలో దాదాపు పాతికేళ్ల పాటు ఒక విశిష్ట శీర్షిక నిర్వహించారు. గణిత సమస్యలను సరదాగా పరిష్కరించే ఈ వ్యాస పరంపర వేలాది మంది పిల్లల్లో విజ్ఞానాసక్తిని పెంచింది.

సాహిత్య రంగంలో ఆయన చేసిన సేవలకు అనేక పురస్కారాలు వరించాయి. "అర్థమున్న కథలు" కథా సంపుటికి 1969 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. 1994 లో తెలుగు విశ్వవిద్యాలయం హాస్య రచయిత పురస్కారం, 1998 లో జ్యేష్ఠ లిటరరీ అవార్డు, 1999 లో కొలసాని చక్రపాణి అవార్డు, 2000 లో ఢిల్లీ తెలుగు అకాడమీ ఉగాది పురస్కారం, 2004 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు వైభవం పురస్కారం అందజేశాయి.

పురస్కారాల కంటే పాఠకుల ప్రేమనే ఆయన ఎక్కువగా విలువైనదిగా భావించేవారు. తన రచనలన్నింటిలోనూ "పేకముక్కలు" కథా సంకలనమే తనకు అత్యంత సంతృప్తినిచ్చిన కృతిగా పేర్కొన్నారు. అయిదు దశాబ్దాల సాహిత్య అనుభవాన్ని, సమాజ పరిశీలనను, వ్యక్తిగత ఆత్మావలోకనాన్ని ఆ కథల్లో నిక్షిప్తం చేశానని ఆయన చెప్పేవారు.

2011 నవంబరు 28న హైదరాబాద్‌లో ఆయన కన్నుమూశారు. జీవితాంతం హేతువాదాన్ని ప్రబోధించిన ఆయన, మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడాలని కోరుకుని తన శరీరాన్ని ఉస్మానియా వైద్య కళాశాలకు దానం చేయడం ఆయన వ్యక్తిత్వ విశాలతకు నిదర్శనం.

ఒక ఆంగ్ల పాత్రికేయుడు చెప్పిన All in one! Second to none! పంక్తులు ఆయన వ్యక్తిత్వాన్ని చక్కగా ఆవిష్కరిస్తాయి.



"చుట్టూ ఉన్న అస్తవ్యస్త ప్రపంచంలోంచి చాలా రుగ్మతల్ని వడబోసి - వాటిలోంచి 'సరదా'ని పిండిన రచయిత. ఆయన ఇబ్బందులు నాకు తెలుసు. చుట్టూ ఉన్న ప్రపంచంలో ఒదగక తప్పని ఇరకాటాలూ తెలుసు. కానీ ప్రతి ఛాలెంజ్ నుంచి మొండిగా వెలుగు రేఖని చూడడం అలవాటు చేసుకున్న మనిషి. ఏదయినా మనస్సుకి నచ్చిన పనయితే పసిపిల్లాడిలాగ పొంగిపోయి పండగ చేసే మనిషి. తన జీవితంలో 'రచన'ని అద్భుతమైన ఆటవిడుపుని చేసుకున్న మనిషి. ఆయన రచనల్లో సాంద్రత వయస్సుతోపాటు చిక్కనయింది. తనకి నచ్చని విషయాల్ని కుండబద్దలు కొట్టేటట్టు చెప్పేవారు. నచ్చిన విషయమయితే పసివాడయిపోయేవారు. కొన్నిజ్ఞాపకాల ఊలుదారాలు అతి సున్నితంగా ఉంటాయి. అయితే ఆ కారణానికే అవి మన్నికగా మనల్ని పెనవేస్తాయి. అవసరాల - మనసులోపలి పొరల్ని అల్లుకున్న మన్నికయిన ఊలుదారం."

- గొల్లపూడి మారుతీరావు



వాయులీన స్వరవిహారి అవసరాల కన్యాకుమారి

-పున్నమరాజు

సంప్రదాయాన్ని కాపాడుతూ నవీనతకు దారి చూపడం గొప్ప కళాకారుల లక్షణం. ఆ లక్షణానికి అవసరాల కన్యాకుమారి గారు సజీవ ఉదాహరణ. వయొలిన్‌ను ఒక వాద్యంగా మాత్రమే కాకుండా, భావాలకు అభివ్యక్తిగా, భక్తికి వాహనంగా మలచిన ప్రముఖ వాయులీన విద్వాంసురాలు అవసరాల కన్యాకుమారి. నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన ఆమె సంగీత ప్రయాణం సాధన, సృజనాత్మకత, గురుభక్తి, సంప్రదాయ పరిరక్షణల సమ్మేళనమైన ఒక మహోన్నత జీవనగాథ.

కర్ణాటక సంగీత ప్రపంచంలో ఒక విశిష్ట శిఖరంగా ఎదిగిన కన్యాకుమారి గారికి సంగీతం వారసత్వంగా లభించింది. 1951లో విజయనగరంలో జన్మించిన కన్యాకుమారికి చిన్ననాటి నుంచే సంగీతంపై అపారమైన ఆసక్తి ఏర్పడింది. ఆమె తల్లిదండ్రులు అవసరాల రామరత్నం, జయలక్ష్మి ఆమె ప్రతిభను గుర్తించి సంగీత సాధనకు ప్రోత్సహించారు.ఇవటూరి విజయేశ్వరరావు, ఎం. చంద్రశేఖరన్, ఎం.ఎల్. వసంతకుమారి వంటి మహనీయుల సన్నిధిలో ఆమె సంగీత విద్యను అభ్యసించారు. ఆ శిక్షణ ఆమెకు కేవలం వయొలిన్ వాయించడం మాత్రమే నేర్పలేదు, సంగీతంలోని ఆత్మను దర్శించే దృష్టిని కూడా ప్రసాదించింది.

కన్యాకుమారి గారి వాయిద్యంలో భావం, భక్తి, నాదం, లయ సమపాళ్లలో మిళితమై ఉంటాయి. గాత్ర సంగీతంలోని సూక్ష్మమైన గమకాలను, భావవ్యక్తీకరణలను వయొలిన్‌పై అంతే సహజంగా పలికించే శైలి ఆమెకు ప్రత్యేకం.ఆమె వయొలిన్ తీగలపైనుంచి జాలువారే ప్రతి స్వరం శ్రోతల హృదయాలను స్పృశిస్తుంది. అందుకే దేశ విదేశాల్లోని సంగీతాభిమానులు ఆమెను అపారంగా ఆదరిస్తున్నారు.

సంగీతరంగంలో తన విశేషానుభవంతో ఆమె అనేక వినూత్న ప్రయోగాలు చేశారు. వయొలిన్, వీణ, నాదస్వరం సమ్మేళనంతో "వాద్య లహరి" ని సృష్టించారు. మూడు వయొలీన్లతో "త్రిశాయి సంగమం" రూపొందించారు. 25, 50, 75, 100 వయొలీన్లతో బృంద ప్రదర్శనలు నిర్వహించి సంగీత ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు.తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఏడు కొండల పేర్లతో ఏడు కొత్త రాగాలను సృష్టించడం ఆమె సంగీత భక్తికి నిదర్శనం. 29 గంటల నిరవధిక వయొలిన్ మారథాన్ ప్రదర్శన ద్వారా ఆమె అంకితభావం ఎంత అపారమో ప్రపంచానికి చాటిచెప్పారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఆమె శిష్య పరంపరకు చెందిన మూడు తరాల వయొలిన్ విద్వాంసులు కర్ణాటక సంగీతాన్ని ప్రచారం చేస్తున్నారు. ఒక కళాకారిణి సాధించిన అత్యున్నత విజయాలలో ఇది ప్రత్యేకమైనది.

సంగీత కళానిధి బిరుదు పొందిన తొలి మహిళా వయొలిన్ విద్వాంసురాలిగా ఆమె చరిత్ర సృష్టించడంతో పాటు ఆమె ప్రతిభకు గుర్తింపుగా పద్మశ్రీ (2015), సంగీత కళానిధి (2016), సంగీత నాటక అకాడమీ పురస్కారం,కలైమామణి, ఉగాది పురస్కారం, టి.టి.కె. అవార్డు, సంగీత చూడామణి, సంగీత కళానిపుణ, అమెరికా మేరీల్యాండ్ గౌరవ పౌరసత్వం, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు వంటి ఎన్నో ప్రతిష్టాత్మక పురస్కారాలు, గౌరవాలు అందుకున్నారు.

స్పర్శలో స్వరాలను సమ్మిళితంచేసి వయొలిన్‌ను వాద్యంగా కాక, వేదంగా ఆరాధించిన నాదయోగిని అవసరాల కన్యాకుమారి సంగీత సామ్రాజ్యంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిద్దాం.

గాన కోకిల పులపాక సుశీల

పున్నమరాజు



స్వరాలకు కూడా జీవం ఉంటుందని, పాటలకు కూడా పరిమళం ఉంటుందని నిరూపించిన అరుదైన గాయని పులపాక సుశీల. ఆమె గాత్రం విన్న ప్రతిసారీ కాలం వెనక్కి నడుస్తుంది, జ్ఞాపకాలు మేల్కొంటాయి, హృదయం ఓ మధురానుభూతిలో తేలిపోతుంది. తెలుగు సినీ సంగీత చరిత్రను స్మరించినప్పుడల్లా మధురంగా మార్మోగే తొలి తరం సుస్వరం సుశీల.మాధుర్యం, భావగాంభీర్యం, శాశ్వతత్వం అనే మూడు లక్షణాలకు ప్రతీకగా నిలిచిన గానకోకిల సుశీల.

1935 నవంబరు 13 న విజయనగరంలో సంగీతాభిమానులైన పులపాక ముకుందరావు, శేషావతారం దంపతులకు జన్మించిన పులపాక సుశీల, భారతీయ సినీ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గానసరస్వతిగా ఎదిగారు. మధురమైన కంఠస్వరం, ఉచ్చారణలో స్పష్టత, భావవ్యక్తీకరణలోని సహజత్వం ఆమె గానానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. అందుకే ఆమెను అభిమానులు ప్రేమతో 'దక్షిణాది లతా మంగేష్కర్' అని పిలుస్తారు. అసాధారణ ప్రతిభ, కఠోర సాధన, అంకితభావంతో ఆమె ఆనాటి ప్రముఖ గాయనీమణుల సరసన తనదైన స్థానాన్ని స్వంతం చేసుకున్నారు.

'కన్నతల్లి' చిత్రంలో 'ఎందుకు పిలిచావెందుకు' పాటతో తెలుగులో ఆమె సినీ గానప్రస్థానం ప్రారంభమైంది. 1956 వ సంవత్సరం ఆమె జీవితంలో కీలక మలుపు తీసుకొచ్చింది. 'మా తోడికోడళ్ళు' చిత్రంలో కథానాయిక సావిత్రికి ఆమె గాత్రదానం చేశారు. తెలుగు, తమిళ భాషల్లో రూపొందిన ఆ చిత్రం ఘన విజయం సాధించడంతో పాటు, రెండు భాషల్లోనూ సుశీల గాత్రం ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. అప్పటి నుంచి ఆమె విజయయాత్ర మరింత వేగం అందుకుంది.అప్పటినుంచి అనేక దశాబ్దాల పాటు తెలుగు సినిమాల్లో సుశీల పాటలేని చిత్రం దాదాపుగా కనిపించలేదు. 1960 నుంచి 1970 ల మధ్యకాలాన్ని ఆమె గాన ప్రస్థానంలోని స్వర్ణయుగంగా సంగీతాభిమానులు భావిస్తారు

కాలం మారినా, సంగీత ధోరణులు మారినా, కొత్త తరాల అభిరుచులకు అనుగుణంగా తన గానాన్ని మలుచుకుంటూ ముందుకు సాగడం ఆమె విశిష్టత. అందుకే అన్ని తరాల ప్రేక్షకులతో ఆమెకు అనుబంధం ఏర్పడింది. ఆమె విజయానికి మూలాధారం శాస్త్రీయ సంగీతంపై ఉన్న పట్టు. విజయనగరం మహారాజా కళాశాలలో ప్రముఖ వయోలిన్ విద్వాంసుడు ద్వారం వెంకటస్వామి నాయుడు వద్ద ఆమె అభ్యసించిన శాస్త్రీయ సంగీతం, ఆమె గానానికి బలమైన పునాదిగా నిలిచింది. ఆ సాధన వల్లే ఆమె స్వరంలో మాధుర్యం, లయ, భావవ్యక్తీకరణ సమపాళ్లలో కలిశాయి.

సుశీల గాన వైభవం తెలుగు భాషకు మాత్రమే పరిమితం కాలేదు. ఆరు దశాబ్దాల సుదీర్ఘ గాన ప్రస్థానంలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, బెంగాలీ, ఒరియా, సంస్కృతం, తుళు, బడుగు, సింహళం, మరాఠీ భాషలతో కలిపి పన్నెండు భాషల్లో దాదాపు నలభై వేలకుపైగా పాటలు ఆలపించారు. భారతీయ భాషల్లో అత్యధిక సంఖ్యలో పాటలు ఆలపించిన గాయని గా గిన్నీస్ రికార్డు ను స్వంతం చేసుకున్నారు.జాతీయ స్థాయిలో ఉత్తమ గాయని పురస్కారం,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కారాలను అందుకున్న తొలి గాయకురాలు గా అపూర్వ గౌరవాన్ని అందుకున్నారు.

సుశీల కేవలం ఒక గాయని మాత్రమే కాదు, సంగీతం ద్వారా కోట్లాది మనసులను సుతారంగా తాకిన సాంస్కృతిక శక్తి. ఎన్నో జాతీయ, ప్రాంతీయ పురస్కారాలు కైవశం చేసుకున్న పులపాక సుశీల స్వరం, సినీ సంగీత భారతికి సువర్ణ కంఠాభరణం.

సంప్రదాయిత – సమకాలీనతల సంగీత వారధి

డా. వైజర్సు బాలసుబ్రహ్మణ్యం



మునుగంటి బి.వి. రామకృష్ణ, దుబాయ్

భారతీయ శాస్త్రీయ కళలు ఆధునిక ప్రపంచంలో తమ ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకోవడానికి నిరంతరం కొత్త మార్గాలను అన్వేషిస్తున్న ఈ కాలంలో, కర్ణాటక సంగీతానికి అంకితభావంతో సేవలందిస్తున్న అరుదైన కళాసాధకులు డా. వైజర్సు బాలసుబ్రహ్మణ్యం గారు. గాయకుడిగా, సంగీత శాస్త్రవేత్తగా, స్వరకర్తగా, గురువుగా బహుముఖ పాత్రల్లో ఆయన చేస్తున్న సేవలు మూడు దశాబ్దాలకుపైగా భారతీయ శాస్త్రీయ సంగీతానికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి.

1971 మే 4 న శ్రీ వైజర్సు ఎస్ వెంకటరమణ శేషగిరిరావు మరియు శ్రీమతి జానకి దంపతులకు జన్మించిన బాలసుబ్రహ్మణ్యం గారు చిన్ననాటి నుంచే సంగీతంపై ఆసక్తి పెంచుకున్నారు. క్రమశిక్షణతో కూడిన శాస్త్రీయ సాధన ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగారు.

వైజర్సు గారి విద్యా ప్రయాణం అత్యంత విశిష్టమైనది. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి సంగీతంలో డాక్టరేట్, మిరాజ్ అఖిల భారతీయ గంధర్వ మహావిద్యాలయ మండలి నుంచి "సంగీతాచార్య" డాక్టరేట్, మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఫిల్. పట్టాలను పొందారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ. పూర్తిచేశారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళాశాలలో శాస్త్రీయ సంగీత శిక్షణను పొందారు. ఈ విస్తృత విద్యా నేపథ్యం ఆయనను సంగీతాన్ని కేవలం కళగా కాకుండా ఒక పరిశోధనా శాస్త్రంగా చూడగలిగే దిశగా తీర్చిదిద్దింది.

ప్రాచీన గురు, శిష్య సంప్రదాయంలో శిక్షణ పొందిన బాలసుబ్రహ్మణ్యం గారు శ్రీ అల్లంరాజు సోమేశ్వరం, శ్రీ ఆర్. కృష్ణమూర్తి, శ్రీ తంపేల్ల సూర్య నారాయణ వంటి మహనీయుల వద్ద గానవిద్యను అభ్యసించారు. లయ శాస్త్రంలో ఆయనకు విద్వాన్ ఆకెళ్ల మల్లికార్జున శర్మ గారి మార్గదర్శనం ప్రత్యేక గుర్తింపును తెచ్చింది.

ప్రతిష్ఠాత్మక రజతోత్సవ మైలురాయిని చేరుకున్న మన
గోల్కొండ వ్యాపారి సంక్షేమ సంఘం (హైదరాబాద్)
గత 25 సంవత్సరాలుగా సభ్యుల సంక్షేమం, సామాజిక సేవ, సమష్టి అభ్యున్నతి కోసం
చేసిన కృషి ప్రశంసనీయం. ఈ విజయవంతమైన ప్రస్థానం మరింత స్ఫూర్తిదాయకంగా
కొనసాగి రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలవాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ...

Achyuta Sundaram Foundation
Generosity Uplifts Lives
10-122, Saidurga Nagar, R.R.V.Puram, Visakhapatnam - 530 029



Velidimalla Sundara Rao and
Achyuta Ranganayakamma

ఆకాశవాణి గ్రేడెడ్ గాయకుడిగా, స్వరకర్తగా ఆయన అనేక కచేరీల ద్వారా శాస్త్రీయ సంగీతాన్ని ప్రజలకు చేరువ చేశారు. సంప్రదాయ నిబంధనలకు కట్టుబడి, అదే సమయంలో రసానుభూతిని కలిగించే ఆయన గానం సంగీత ప్రియులచే విశేషంగా ప్రశంసించబడుతోంది.

తెలుగు వాగ్గేయకారుల కృతులను వెలుగులోకి తెచ్చే దిశగా ఆయన చేసిన కృషి ప్రత్యేకమైనది. "బ్రోవవమ్మ", "సంహిత", "శ్రీ ఆదిభట్ల నారాయణదాస వాగ్గేయ వైభవం" వంటి సంగీత ఆల్బమ్ లు ఆయన పరిశోధనా దృష్టిని ప్రతిబింబిస్తాయి. అనేక సంగీత గ్రంథాలను రచించి, జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలు కూడా సమర్పించారు. "ప్రణవం" సంగీత పత్రికకు ప్రధాన సంపాదకుడిగా కూడా సేవలందించారు.

సంగీత విద్యాభివృద్ధి ఆయన సేవలలో ముఖ్యమైన భాగం. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాలలో అధ్యాపకునిగా సేవలందిస్త పాఠ్యక్రమాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.

హైదరాబాద్‌లో స్థాపించిన "భైరవి సంగీత అకాడమీ" ద్వారా అనేక మంది శిష్యులను తీర్చిదిద్దారు. మనోధర్మ సంగీతం, స్వరకల్పన, లయ విజ్ఞానం వంటి అంశాలపై ఆన్‌లైన్ కోర్సుల ద్వారా ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులకు కర్ణాటక సంగీతాన్ని పరిచయం చేశారు.

డా. బాలసుబ్రహ్మణ్యం గారు అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్నారు. భారత ప్రభుత్వ ఫెలోషిప్‌లు, యంగ్ టాలెంట్ స్కాలర్‌షిప్, యుకేలో మ్యూజిక్ ఎక్సలెన్స్ అవార్డు, అమెరికాలో వాగ్గేయ వరప్రసాది పురస్కారం ఆయన ప్రతిభకు నిదర్శనాలు.అత్యంత గౌరవనీయమైన శ్రీ కంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాన్ హోదా ఆయన కళా ప్రస్థానంలో శిఖర స్థానం. సంప్రదాయం, సమకాలీనత మధ్య ఒక సజీవ వారధిగా నిలుస్తూ, మూలాలను కాపాడుకుంటూనే కొత్త మార్గాలను స్వీకరిస్తూ డా. వైజర్సు బాలసుబ్రహ్మణ్యం గారు చేస్తున్న సేవలు కర్ణాటక సంగీతానికి శాశ్వత సంపదగా నిలుస్తాయి.

రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తూ, భారతీయ శాస్త్రీయ సంగీత వైభవాన్ని మరింత విస్తరింపజేస్తున్న శ్రీ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం గారు మన గోల్కొండ వ్యాపారి కుటుంబానికి చెందినవారు కావడం మనందరికీ గర్వకారణం.

సేవా స్ఫూర్తి, సంఘీభావం, సభ్యుల సంక్షేమం
అనే సమున్నత విలువలతో పాతికేళ్ల ప్రస్థానాన్ని విజయవంతంగా
పూర్తి చేసుకున్న మన గోల్కొండ వ్యాపారి సంక్షేమ సంఘం (హైదరాబాద్)
రజతోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకం. మన సంఘం ఇలాగే మరింత
అభివృద్ధి చెందుతూ సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటూ....

శుభాభినందనలతో

Dr Janardhanam Kolipakkam

Dental Surgeon

Nanganallur, Chennai - 600061

Ph. 98402 61151

అద్వితీయ గళాకారుడు - పున్నమరాజు

- అవసరాల రామారావు



దక్షిణ భారతదేశ వ్యాప్తంగా ప్రత్యక్ష వివాహ వ్యాఖ్యానాల నుంచి మహాసభల వరకు, కార్పొరేట్ ఈవెంట్స్ నుంచి సాంస్కృతిక ఉత్సవాల వరకు, గ్రామీణ ప్రాంతాల నుంచి మహానగరాల వరకు అనేక సాంస్కృతిక, సాహిత్య, సంగీత, వివాహ కార్యక్రమాలకు ప్రత్యక్ష వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ తన వాక్పటిమతో,గంభీర గళ మాధుర్యంతో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటున్న అద్వితీయ 'గళాకారుడు' పున్నమరాజు ఉమామహేశ్వరరావు, "వ్యాఖ్యాన కళారత్న" బిరుదాంకితులు. కథలు, ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ వికాస వ్యాసాల ద్వారా పాఠకులను ప్రభావితం చేస్తూనే, ఆలోచనాత్మక యూట్యూబ్ వీడియోల ద్వారా ప్రేక్షకుల్లో చైతన్యాన్ని నింపుతూ స్ఫూర్తిదాయక జీవన సందేశాలను విస్తరిస్తున్నారు.

కలం, గళం రెండింటికీ 'పున్నమరాజు' అనే ఇంటిపేరునే చిరునామాగా చేసుకుని, తెలుగు భాషా వైభవాన్ని, సాంస్కృతిక సంపదను తరతరాలకు చేరవేయడంలో-రచయితగా, వ్యాఖ్యాతగా, సృజనశీలిగా అవిశ్రాంత కృషి చేస్తున్న ఉమామహేశ్వరరావు, శ్రీ పున్నమరాజు రామచంద్రరావు, సుశీల పుణ్య దంపతులకు పిఠాపురంలో జన్మించారు. ఆంధ్రాబ్యాంకులో ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి, నిబద్ధతతో అందించిన సేవలకు గుర్తింపుగా బంగారపతకాన్ని, ఛైర్మన్ క్లబ్ సభ్యత్వాన్ని సాధించిన పున్నమరాజు, యూనియన్ బ్యాంక్‌లో చీఫ్ మేనేజర్‌గా ఉద్యోగ విరమణ చేసారు.

తాను సాధించిన ప్రతి విజయం వెనుక జీవిత భాగస్వామి శ్రీమతి రాధిక అందించిన నిరంతర సహకారం, ప్రోత్సాహమే ప్రధాన కారణమని పున్నమరాజు కృతజ్ఞతతో పేర్కొంటారు. వారి కుమార్తె స్నేహితా విశ్వనాథ్ ప్రస్తుతం అమెరికాలో గృహిణిగా కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.ఉద్యోగరీత్యా హైదరాబాద్ నివాసి అయిన కుమారుడు సహృదయ్ రచయితగా, లఘుచిత్ర దర్శకుడిగా తన సృజనాత్మక ప్రవృత్తికి పదును పెడుతూ కళారంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదిస్తున్నారు.

పున్నమరాజు ప్రధాన సంపాదకత్వంలో, మన గోల్కొండ వ్యాపారి సంక్షేమ సంఘం ప్రచురిస్తున్న "రజత దీప్తి- జ్ఞాపకాల వెలుగులు" స్మరణిక వైవిధ్యభరిత అంశాలతో, సృజనాత్మక విలువలతో రూపుదిద్దుకోవడం సంఘ చరిత్రలో మరో విశిష్ట అధ్యాయంగా నిలుస్తుంది. అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా "వ్యాఖ్యాన కళారత్న" బిరుదాన్ని అందుకున్న పున్నమరాజు కీర్తి కిరీటంలో మరిన్ని విజయరత్నాలు చేరాలని కోరుకుందాం.



"'పున్నమరాజు' కు అద్భుతమైన వ్యాఖ్యాన చాతుర్యం ఉంది, శబ్ద గాంభీర్యం ఉంది. అతని భాషణం కర్ణ తోషణం. 'పున్నమరాజు' కి నా ఆశీస్సులు!"

-జ్ఞానపీఠ పురస్కార గ్రహీత శ్రీ డా. సి. నారాయణరెడ్డి



"ఒక సభ రసరంజకంగా జరగాలంటే సభా వ్యాఖ్యాత పాత్ర చాలా ప్రముఖ మైనది. 'పున్నమరాజు' సభా నిర్వహణా సామర్థ్యం అద్భుతం, అభినందనలు!"

- సినీ నటులు, దర్శకులు, రచయిత శ్రీ తనికెళ్ళ భరణి



"సభా కార్యక్రమాల్ని అర్థవంతంగా, ఆర్ద్రవంతంగా పూర్తి తెలుగులో, కొత్త కొత్త పద ప్రయోగాలతో నిర్వహిస్తున్న మిత్రులు 'పున్నమరాజు' గారికి అభినందనలు!"

-ఆస్కార్ పురస్కార గ్రహీత, సినీ గేయ రచయిత శ్రీ చంద్రబోస్



"స్పష్టమైన అవగాహన, భాషా మాధుర్యం, మనసుకి హాయి కలిగించేలా సభా నిర్వహణ 'పున్నమరాజు' ప్రత్యేకతలు. భాషా సంస్కృతులు, సంస్కారం తెలిసిన ఉత్తమ వ్యాఖ్యాత 'పున్నమరాజు' గారికి అభినందనలు!"

-భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, శ్రీ ఎల్వీ గంగాధరశాస్త్రి

SWAYAMKRUSHI (NGO)

Self-Reliance for the mentally challenged

(Founder: Smt. Ramavarapu Manjula Kalyan)



Mission: To house and train intellectually challenged adults before facilitating their employment and independent living within the community.

Vision: To build a society where the less fortunate live with dignity, pride and as productive members of the society.

The concept of Swayamkrushi was not to establish a traditional school but to develop a "post-school program" catering to girls above the age of 18.

Smt Manjula Kalyan is the innovator behind this initiative. While working as a lecturer in National Institute for the Mentally Handicapped she interacted with parents of girls with intellectual disabilities. She recognised their concern: who would care for their children once they are no longer do so. In 1991, coinciding with the "Year of the Girl Child", Smt Manjula's strong motivation to serve this population, along with the support and encouragement of her family, prompted to create "Swayamkrushi". Starting with a "group home" accommodating three girls and a caregiver, Manjula encountered initial reluctance from landlords and misunderstandings within the community.

To address the shortage of trained caregivers, Swayamkrushi established a certified training program for caregivers called Special Certificate in Intellectual Disability (SCIL) recognised by NIMH/Rehabilitation Council of India. Trained over 50 destitute women who now serve both within Swayamkrushi and other organizations.

Recognizing the need for special educators in the country, Manjula initiated a bachelor's program (B Ed) in special education, which got recognition of the Government of India and Osmania University. Over 100 special educators trained at Swayamkrushi are now employed in various parts of the world, furthering the cause of inclusive education. Curriculum for B Ed includes a) Community Living Skills (Mobility, Stores and Services, Restaurants and Recreation), b) Home Living Skills (Personal Care, Home Maintenance and Food-related)

Programs and Services of "Swayamkrushi"

Skill Development, Educational Support, Vocational Training, Awareness and Advocacy, Family Support and Community Integration

The method of work of "Swayamkrushi"

Survey, Placement, On-the-job training, Maintenance Support, Withdraw Support, Follow up.

Smt Manjula worked as Qualified trainer in a) Good Shepherd Convent, Bengaluru, b) Amrit Kaur Bal Vihar in New Delhi, c) Durgabai Deshmukh Vocational Training Centre, Chennai and Hyderabad, d) Pursued her master's degree in special education at the University of Pittsburgh in the United States e) Joined the National Institute for the Mentally Handicapped in 1988 and served till 1991

Some of the Honors and Awards received:

v Dr. Shakuntala Devi Medical & Health Award - 2000 v National Award for the Welfare of People with disabilities given to Swayamkrushi - 2002 v National Award for Best Individual Professional 2018 from the Vice President of India - 3rd December 2018 v "Naari Shakthi Puraskar' by NIVEDITHAM - 2019

Website: www.https://swayamkrushi.org/ Email: swayamkrushimk@gmail.com,

Phone: 9704245454, 9963766729

శ్రీ జనార్ధన మునిసిపల్ ప్రైమరీ స్కూల్

(శ్రీ పున్నమరాజు జనార్ధనరావు గారు ఇచ్చిన పాఠశాల భవనం)



పున్నమరాజు జనార్ధనరావుగారు 14.02.1909 న మండపేటలో శ్రీ పున్నమరాజు భానుమూర్తి మరియు శ్రీమతి చూడామణి దంపతులకు జన్మించారు. వీరు మండపేటలో మొదటి పట్టభద్రుడు. మండపేటలో సుమారు 90 సంవత్సరాల క్రితం శ్రీ జనార్ధనరావు ప్రాథమిక పాఠశాలకు భవనాన్ని దానంగా ఇచ్చారు.ఈ పాఠశాలను మండపేట పురపాలక సంఘం స్వాధీనం చేసుకున్న తరువాత కూడా శ్రీ జనార్ధన మున్సిపల్ ప్రైమరీ స్కూల్గా కొనసాగుతోంది. పంచాయతీ రాజ్ శాఖలో పనిచేసి పదవీ విరమణ చేసిన తర్వాత జనార్ధనరావు గారు భగవద్గీతపై ఒక పుస్తకాన్ని రచించారు. ఆయన భగవద్గీత పై విశ్లేషణాత్మక ప్రసంగాలు ఇచ్చేవారు.

CARE INDIA MEDICAL SOCIETY (CIMS), PUNE

FOUNDER TRUSTEES:

SRI NYAYAPATHI NARASIMHA SWAMY AND DR MADHURI KAVOORI



Sri Nyayapathi Narasimha Swamy (Colonel Retd) hails from Visakhapatnam and was born to Sri N Srinivasa Rao and Smt. N Sita Ratnam on 05.06.1943

Moved by the death of his mother due to cancer, he has taken up a challenge to mitigate the pain of suffering for cancer patients. Took premature retirement from the army and visited USA and UK to see how palliative care was administered at close quarters.

Sri Swamy along with his wife Dr Madhuri started Care India Medial Society, Pune in February 1993 as a unique public charitable trustee.

The trust provides a social support system to the community in preventive, early detection and end of life care aspects of cancer control management.

The activities of societies are divided into four categories:

a) SATSEVA (home care for palliative care patients)

b) MATRUSEVA (Health maintenance programme for women - prevention and early detection)

c) VISHRANTI (respite and palliative care centre) 15 bedded hospital

d) CANTREAT (to address inaction due to ignorance or non-availability of resources for expensive treatment)

CIMS comprises 60 medical professionals.

At the age of 83 years, Sri Swamy attends the hospital six days a week @ 5 hours a day to motivate and guide his team and provides yeomen service.

Contact details: 020-26441808, Website: https://www.cimspune.com

వేద విజ్ఞాన సమితి ట్రస్ట్

ఆధ్యాత్మిక చైతన్య స్రవంతి - వేద విజ్ఞాన సమితి

హిందూ రక్షతి రక్షితః

సమాజంలో నిద్రాణమై ఉన్న దైవత్వాన్ని మేల్కొలిపి, ఆధ్యాత్మికతను కేవలం ఆరాధనకే పరిమితం చేయకుండా జీవనశైలిగా పునరుద్ధరించాలనే ధృఢ సంకల్పంతో 2019 లో స్థాపించబడిన సంస్థ వేద విజ్ఞాన సమితి. పిల్లలు, యువత, తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకొని రెండు తెలుగు రాష్ట్రాలలో విస్తృత స్థాయిలో ఆధ్యాత్మిక ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలో సనాతన ధర్మ విలువల పట్ల అవగాహన, ఆచరణలను పెంపొందించేందుకు ఈ సంస్థ నిరంతరం కృషి చేస్తోంది.

అక్షర యజ్ఞం, దైవారాధన, ఆధ్యాత్మిక చైతన్యం, గీతా జ్ఞాన్ కార్యక్రమాలు వేద విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రధాన కార్యక్రమాలు. ఆధ్యాత్మిక జ్ఞాన ప్రచారంలో భాగంగా వెలువడుతున్న "సత్యపథం" ఆధ్యాత్మిక మాసపత్రిక ద్వారా సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, వేదాంత తత్వం, మహనీయుల జీవిత సందేశాలు పాఠకులకు అందించబడుతున్నాయి. కంచి కామకోటి పీఠం సౌజన్యంతో పర్యావరణ పరిరక్షణకు ఉద్దేశించిన హరితోత్సవం కార్యక్రమం, ఆలయ పరిపాలనలో నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో Certificate Course on Temple Management కార్యక్రమాలను కూడా విజయవంతంగా నిర్వహిస్తోంది.

రెండు తెలుగు రాష్ట్రాలలోని దాదాపు అన్ని జిల్లాలలో, అనేక ఆలయాలను కార్యక్షేత్రాలుగా చేసుకొని వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న వేద విజ్ఞాన సమితి, భవిష్యత్ తరాలకు భారతీయ సంస్కృతి, సనాతన విలువలను అందించడంలో విశిష్ట పాత్ర పోషిస్తోంది. ఈ మహత్తర ధార్మిక సేవా యజ్ఞానికి మేనేజింగ్ ట్రస్టీ **శ్రీ అవసరాల సాయి ప్రభాకర్, (9182624182)** నాయకత్వం వహిస్తూ సంస్థను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారు.

పాస్ మనోవికాస్ - తిరుపతి

(స్వచ్ఛంద సేవా సంస్థ)



తమగురించి తాము ఆలోచించుకోలేని, తమ ఆకలిని సైతం గుర్తించలేని అభాగ్యులైన వారి ఆలనా పాలనా చూసుకునే అమ్మ లాంటి ఆశ్రయం పాస్ మనోవికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ. బుద్ధిమాంద్యతగల వారి ఆత్మీయ ఆరామం పాస్ మనోవికాస్ ప్రత్యేక శిక్షణా కేంద్రం

బుద్ధిమాంద్యతగలవారిని అహర్నిశలూ కంటికి రెప్పలా చూసుకునే ఈ తండ్రిలాంటి ఆశ్రమం ఏప్రిల్ 2000వ సంవత్సరంలో తిరుపతిలో బాల కృష్ణమూర్తిగారి నేతృత్వంలో 10 మంది పిల్లలతో ప్రారంభమయినది. గత 19 సంవత్సరాల నుండి శ్రీ పున్నమరాజు మరళీ కృష్ణ ఆధ్వర్యంలో దినదినాభివృద్ధి చెందుతూ మరింత నాణ్యమైన సేవలను అందిస్తోంది. ఈ స్వచ్ఛంద సేవా సంస్థలో ప్రస్తుతం 72 మంది ఆశ్రయం పొందుతున్నారు. వీరిలో సుమారు 40 మంది అనాధలైన వారు.

శిక్షణపొందిన ప్రత్యేక ఉపాధ్యాయుల పర్యవేక్షణలో, ప్రత్యేక విద్యావిధానం, బోధనోపకరణాల ద్వారా వివిధ దైనందిన అంశాల్లో శిక్షణ ఇస్తూ, వారు కూడా సమాజానికి ఉపయోగపడగలరు అనే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటి వరకు ఈ సంస్థ నుండి సమారు 650 మంది శిక్షణ అందుకున్నారు. ప్రత్యేక విద్యలో బి.ఇడి., డిప్లమో చేసి, 16 సవంత్సరాలకు పైగా అనుభవం గల ప్రత్యేక ఉపాధ్యాయులు 8 మండి ఈ సంస్థలో సేవలు అందిస్తున్నారు. 24 గంటలూ ఆశ్రమవాసులను కంటికి రెప్పలా చూసుకునే 6 గురు ఆయాలు, మాటలు రాని వారికి శిక్షణ ఇచ్చే స్పీచ్ థెరపిస్ట్, శరీర అవయవాలను కదపలేని వారిలో చలనం కలిగించేందుకు ఫిజియో థెరపిస్ట్ సేవలందిస్తున్నారు.

రీహాబిలిటేషన్ ఇంటర్నేషనల్ సంస్థ, హాంగ్కాంగ్ ఫౌండేషన్ న్యూయార్క్ వారు 2010 సంవత్సరానికి భారత దేశంలో ఉత్తమ సేవా సంస్థ అవార్డును పాస్ మనోవికాస్కు అందించారు.

సంప్రదింపు : 9247118447, Website: https://www.passmanovikas.com

శ్రీ గోల్కొండ వ్యాపారి శ్రీవైష్ణవ సమాజం, (Regd. No. 1/1938)

Gade Vari Street, Berhampur, Ganjam Dist. Odish



1901వ సంవత్సరంలో శ్రీ పార్థసారథి అయ్యంగార్ గారు అయోధ్యకు వెళ్లే మార్గంలో బెర్హంపూర్‌ను సందర్శించి మన సమాజ సభ్యులకు వైష్ణవ సంస్కృతిని ప్రోత్సహించవలసిన ఆవశ్యకతను తెలియజేసారు. ఆ తరువాత, 1909 లో బెర్హంపూర్‌లోని మన సమాజ పెద్దలు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆ సమావేశంలో సమాజం ప్రారంభించి శ్రీ బచ్చు నరసింహ స్వామిని అధ్యక్షుడిగా మరియు శ్రీ గాదే జగన్నాథ స్వామిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అప్పటి నుండి, సమాజం వార్షిక సమావేశాలను నిర్వహిస్తూ, పిల్లల విద్యను ప్రోత్సహించడానికి వారికి బహుమతులు ప్రదానం చేస్తూ వస్తోంది. బెర్హంపూర్ సమాజం 1938 వ సంవత్సరంలో సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద నమోదు చేయబడింది.

శ్రీమతి న్యాయపతి సుభద్రమ్మ సమాజం కోసం ఉదారంగా విరాళాలు ఇచ్చారు. అదేవిధంగా శ్రీ బచ్చు చిననరసింహ స్వామి తమ ఇంటికి దక్షిణ దిశలో ఉన్న (శిథిలావస్థలో ఉన్న భవనంతో కూడిన) భూమిని సమాజం కోసం బహుమతిగా ఇచ్చారు. 1996లో ఆ భవనాన్ని కూల్చివేసి కొత్త భవనాన్ని నిర్మించారు. 2012వ సంవత్సరంలో శ్రీ న్యాయపతి రఘునాథ రావు మరియు శ్రీమతి న్యాయపతి లక్ష్మమ్మల పిల్లలు ఆ భవనం యొక్క మొదటి అంతస్తులో వివాహ మండపాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఆ వివాహ మండపములో సమాజం కార్యక్రమాలు జరుగుతున్నాయి.వివిధ కారణాల వల్ల చాలా కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినప్పటికీ, ప్రస్తుత ఈసీ బెర్హంపూర్ సమాజాన్ని సమర్థవంతంగా నడపడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. ప్రతి సంవత్సరం వార్షిక సమావేశాలు నిర్వహిస్తూ పిల్లలకు బహుమతులు అందజేస్తున్నారు.

ప్రస్తుత కమిటీ సభ్యులు:

1) శ్రీ న్యాయపతి వెంకట రామకృష్ణారావు	అధ్యక్షుడు	9777673345
2) శ్రీ గాదె వెంకట రంగరావు	కార్యదర్శి	9437518180

శ్రీ వెలిదిమళ్ల సుందరరావు శ్రీమతి అచ్యుత రంగనాయకమ్మ బ్రాహ్మణ సేవ సంఘ భవనము

(కల్యాణ మండపం), పెద్దాపురం



శ్రీ కొత్తపల్లి (నిడసనమెట్ల) సీతామరామయ్య గారు పెద్దాపురం మరియు కాకినాడ ప్రాంత బ్రాహ్మణ సంఘాలకు అధ్వర్యం వహించేవారు. శ్రీమతి అచ్యుత రంగనాయకమ్మ గారు వారి సోదరి. సీతామరామయ్య గారు పెద్దాపురం బ్రాహ్మణ సేవసంఘం కోసం శాశ్వత భవనాన్ని నిర్మించ తలపెట్టి, మేనల్లుళ్ళు వెలిదిమళ్ళ సోదరులని ఒప్పించి తగు విరాళాలు సేకరింపజేసి భవనాన్ని నిర్మించారు. అందుకు గుర్తుగా వెలిదిమళ్ళ సోదరులు వారి తలిదండ్రులైన వెలిదిమళ్ల సుందరరావు శ్రీమతి అచ్యుత రంగనాయకమ్మ గార్ల పేర్లను ఈ భవనానికి పెట్టి వెలిదిమళ్ళ కుటంబీకులకు ఎనలేని గౌరవం కల్పించేరు. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత ఆస్తి.



కీ. శే. శ్రీ కొత్తపల్లి (నిడసనమెట్ల) సీతామరామయ్య గారి రెండో కుమారుడు శ్రీ కొత్తపల్లి తిమ్మాజీ గారు (97054 11222) ప్రస్తుతం పెద్దాపురం బ్రాహ్మణ సేవా సంఘానికి కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. అచ్యుత సుందరం ఫౌండేషన్ (ASF) కార్యదర్శి, ఢిల్లీ లో ఉన్నతోద్యోగంలో ఉన్న శ్రీ జగన్నాధ్ వెలిదిమళ్ళ గారు (9999055656) బ్రాహ్మణ సేవా సంఘానికి తగిన సహాయ సహకారాలు అందిస్తున్నారు.

శ్రీ కాంచీపురం గోల్కొండ వ్యాపారుల శ్రీ వైష్ణవ తధియారాధన సభ (SKGVSVT)

(Regd. No. 6/1909)

75/29, సన్నిధి స్ట్రీట్, లిటిల్ కాంచీపురం, కాంచీపురం జిల్లా, 631501



బ్రహ్మోత్సవాల కోసం కాంచీపురం వచ్చే మన సంఘ సభ్యులు ఆశ్రయం, ఆహారం కోసం ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను పరిష్కరించడానికి మన సంఘ సభ్యులు 100 స్తంభాల మండపంలో సమావేసమయ్యి ఒక సభను ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు.

ఫలితంగా శ్రీ కాంచీపురం గోల్కొండ వ్యాపారుల శ్రీ వైష్ణవ తధియారాధన సభ (రాఖ+మూమి) 23.06.1909 న నమోదు చేయబడింది. అదే సంవత్సరం శ్రీపెరంబుదూర్ తాలూకాలోని మణిమంగళం గ్రామానికి చెందిన మన సభ్యురాలు శ్రీమతి చక్రపాణి పెరుందేవమ్మ సభకు భవనం మరియు బ్రహ్మోత్సవాల కోసం కాంచీపురం సందర్శించు మన సంఘ సభ్యులు ప్రతిఒక్కరికీ అన్నదానం చేయాలనే ప్రత్యేక ఉద్దేశ్యంతో 4.21 ఎకరాల వ్యవసాయ భూమిని విరాళంగా ఇచ్చారు. ప్రతి సంవత్సరం గరుడ సేవ రోజున మధ్యాహ్నం 3 గంటలకు సర్వసభ్య సమావేశం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రతిరోజూ సభా భవన ద్వారం వద్ద నిలబడి పెరుమాళ్ దర్శనం చేసుకునే అదృష్టం మనకుంది. సభ్యులు రూ. 151/- చెల్లించి సభ్యుడు/సభ్యురాలు మరియు కావచ్చు సభ అభివృద్ధికి సూచనలు ఇవ్వవచ్చు.

బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవ మరియు రథోత్సవానికి విరాళం రూ. 1500/-

జీవితకాల సభ్యత్వం మరియు జీవితకాల దాతలకు రుసుము వరుసగా రూ. 5000/- మరియు రూ. 10000/-

విరాళాలు నగదు మరియు వస్తు రూపంలో స్వీకరించబడతాయి.

ప్రస్తుత కమిటీ సభ్యులు:

శ్రీ మాతేటి వి ఎల్ ఎన్ రత్న ప్రసాద్	**అధ్యక్షుడు**	**8317649078**
శ్రీ కొండపల్లి పట్టాభిరామన్	**కార్యదర్శి**	**7338889028**

e-mail: svgvtsabha@yahoo.co.in

గోల్కొండ వ్యాపారుల చరిత్ర

కీ:శే గాదె జగన్నాథ స్వామి వారి కృతి

॥ఉ॥

భారత పుణ్యభూమి గల బ్రాహ్మణులు ఎల్లరు నార్య సంతతిన్
జేరిన వారె, యందు బహు శిష్టులు కర్మకులాంధ్ర భూసురుల్.
వీరనేక శాఖలుగా వేర్వడి రందుల గోల్కొండ
వ్యాపారులు లౌకిక క్రియల బ్రాజ్ఞులు వైష్ణవ సంప్రదాయకుల్

॥సీ॥

గోల్కొండ రాజ్యంబు కూలిపోయిన వెనుక హైదరాబాద్ రాజ్యంబు
తిరగ స్థిరపడు దాకా నా దేశంబు మరాజకమై ఉండే
కొన్ని ఏండ్లట్టి తరిన్వేపారి త్రయమున వెడలిరి కొందరు
ద్రవిడ కన్నడ జనస్థానములకు మరి కొందరుద్యోగ
మర్యాద లాసించి ప్రాగ్భూములకు నోలి బయనమైరి

॥ఆ॥

కొన్ని ఇండ్ల వారు గోల్కొండ వ్యాపారుల్ కళింగ సీమకేగుదెంచి
గడన చేసి వెలుచ గరణీయ వృత్తుల ప్రాప్త వసతులగుచు బ్రబలి రిందు.

॥ఉ॥

పౌరుష కీర్తి సంపదల వర్ధిల్లు తొల్లింటి గోల్కొండ వ్యా
పారి గృహస్తులందు ఒక పాతిక ముప్పది ఇండ్లవారలీ
దూరపు తూర్పు సీమలకు దూకొని వచ్చి వసించి రిందులో
ధీరులు గాదివారు కడుదిట్టలు న్యాయపతి వారు చూడగన్.

॥సీ॥

తెలంగాణ్య నియోగ తెగకు జెందుట జేసి
నియ్యోగులను సంజ్ఞ నెగడి నారు గోల్కొండపురి యున్నతో ద్యోగముల నెరసి
వ్యాపారులను పేరా వెలసినారు
అల విశిష్టాద్వైత మనుసరించుట జేసి
శ్రీ వైష్ణవు లనంగ జెలగినారు
వైదిక సిద్ధాంత మాదరించుట జేసి
పరమ వైదికులన బడలినారు.

॥తే॥

బ్రహ్మకులజులు మా శాఖ వారి కుర్వి
జెల్లు జతు రాఖ్య లిటువలె జిత్రము గను
మహిత రామానుజాచార్య మతం నందు
నభి మతము గాదె వీరికి నాది నుండి.

॥సీ॥

ఉన్నతోద్యోగ సంయుక్త జీవన మన్న
ప్రాజ్ఞులౌ వ్యాపారి వారి సొమ్ము
బంధు సమాజైక పరిపోషణం బన్న
ప్రాజ్ఞులౌ వ్యాపారి వారి సొమ్ము
సంగీత సాహిత్య సరస గోష్ఠి యటన్న
ప్రాజ్ఞులౌ వ్యాపారి వారి సొమ్ము
చక్రి సత్క్రైంకర్య సామ్రాజ్ఞ పద మన్న
ప్రాజ్ఞులౌ వ్యాపారి వారి సొమ్ము.

॥తే॥

యనుచు లోకులు తమ్మునెట్లెంచు కొనగ
బౌరుషోద్యోగ కీర్తుల బ్రబలినారు
స్వీయ జన్మ సాఫల్యంబు జెంది రౌర
జగతిం గోల్కొండ వ్యాపారి శాఖ వారు.

॥తే॥

స్వమతమందు స్వజాతి స్వబంధువు లందు
వేరికభిమాన ముండునో వారి దైన
మనుగడయె చూడ ధన్యమౌ మనుగడ సుడి
తక్కు వారాల బ్రతుకులు లెక్క రావు.

॥ఉ॥

జాతిని నీతినెందు మన ఛాయకు బోలని వారలయ్యురు నా
శ్వేతముఖుల్ స్వజాతి మత వేషము నందభిసక్తు లౌటగా
భూతి సమృద్ధి పొంది బహు భూముల నేర్కొన జొచ్చి రుద్ధతిన్
జాతి మతాభిమాన మెద జార్చిన వారికి శ్రేయ మబ్బునే

॥మ॥

వనిత వాంఛనొ విత్తకాంక్షనో సదా వర్తించులోభాత్ములౌ
చును సామాన్యుల జన్మ మొక్క ఘనమా! చర్చింప లోకంబుకై
నను దేశంబునకై సంఘంబునకైనన్ మేలు గావించు తత్
జెనుడే పుణ్యుడు కీర్తి గణ్యుడు జగన్మాన్యుండు ధన్యుడిలన్.

॥ఉ॥

వేదము బ్రహ్మ సూత్రముల విస్తృత గీతల విశ్వసించి వ్యా
సాధి మహర్షి సన్నిభుల యామున ముఖ్యుల సన్నుతించి దు
ర్వాద వితీర్ణ లౌచూ యతి రాజ పదాబ్జము లాశ్రయించి
లక్ష్మీ దయితున్ భుజింపగల శేముషి ధధర్యులె ధన్యులిద్ధరిన్.

॥కం॥

ద్రావిడ పూర్వాచార్యుల సేవించు చెల్లు వారి శ్రీ సూక్తుల సం
భావించుటొప్పు గానీ
దైవత వాంగ్మయము విడువ దగునే మనకున్

॥తే॥

మెట్ట వేదాంత మతముల మెలగాకుండ
దుస్సమాజ మతంబుల దూరకుండా
భావ దాస్యంబు వర్జించి భవ్యమతులు
వ్యాస మత ధర్మ సంసక్తి ప్రబలు టొప్పు

॥కం॥

భరతోర్వి బుట్టు నరులకు
బురుషార్థము లెరిగి వాని బొందుట కొరకున్ వారిని భుజింప దగునిది
పరమార్థము ఋషుల సూక్తి పాటింపవలెన్

॥కం॥

భారత కృతి చోదిత మగు
పారాశరి సూక్తులెవరు పాటించి సదా
చార ప్రవిష్ట లగుదురో
వారికి సమగూడు భోగభాగ్యయశంబుల్.

॥కం॥

వ్యాపారి వైష్ణ వుండను
ద్వైపాయన మౌని మతము ధర్మజ్ఞుడ నై
చేపట్టి భాషకారుల
శ్రీ పాదము నాశ్రయింతు శిష్టులు మెచ్చన్.

॥ఉ॥

కౌముది ముట్టలేదు ఘనకావ్యములన్ పఠింపలేదు మా
స్వామి కృపా విశేషమున సాహితి నించుక సంతరించి యు
ద్ధామ కవిత్వ పద్ధతి నుధార సుధా రసాధార లొల్కగా
నీ మెయి జెప్పుచుందు క్షమింయింపుడు దోషములున్న ధీ నిధుల్

॥కం॥

హరిహించు గలి భయంబును హరిహించును
పాతకములు సాదర బుద్ధిన్
బరికించి కృతి పఠించిన
సరసుల కొడ గూడు సౌఖ్య సంపదలుర్విన్.

గోల్కొండవ్యాపారుల ప్రగతి

శ్రీనివాస్ లింగం, దుబాయ్

అక్కన్న మాదన్న చక్కగ చేరి
గోల్కొండ కోటన కూర్మిని చూపి,
మంత్రులై తంత్రమున్ మంచిగ నడిపి,
సోదరులిర్వురు శోభనుదెచ్చె!!



కంచర్లగోపన్న కదిలించి కలము
శతకము రచియించి జానకీ సఖుడు
శ్రీరామునిపయి రాజిల్లెను భువిని
వాగ్గేయకారుడై వాసికెక్కి సుమి!

గోల్కొండ వ్యాపారి కులపెద్దలైన
వీరు చక్కనిబాట వేసిరి, మాకు
మంచి మార్గముఁ జూపి మక్కువఁ బెంచె
ధార్మిక మైనట్టి కర్మల యందు!

దేశ ప్రగతియందు తీరుగ నిల్చి
దేశభక్తిని చాటి ధీరులైయుండి
నిత్యము విడువక నిన్నేకొలిచెడు
వరమిడుమయ్య ఈశ్వర దయజూపి॥



గోల్కొండ వ్యాపార సంక్షేమ సంఘం ప్రగతి గీతం

రచన: మంజు న్యాయపతి, బరంపురం, ఒరిస్సా

మమతల వంతెనలా మనసున్న మల్లియలా
గోల్కొండ వ్యాపారుల మానస పుత్రికలా
వెలిసిందో నవతరం పలికింది స్వాగతం.
ఐకమత్యమే మహాబలమంటూ చేయా చేయీ కలిపింది
వెలసిందో నవతరం స్వాగతం పలికింది

ఒకనాటి చరిత్రని తిరిగి రాయాలని
వైష్ణవత్వానికి మించిన మానవత్వం లేదని
నేడు మళ్ళీ సంఘం ఏకమై చాటింపుచేస్తోంది
తిరిగి మన బంధుమిత్రులను ఏకం చేయబూనింది.
చేయీచేయి కలిపి కదిలిందో నవతరం
గోల్కొండ వ్యాపార సంక్షేమ సంఘం.

నాటి నవాబుల పాలన సమయంలో
బ్రాహ్మణులందరూ గోల్కొండను వదిలారు
సాగరాలను దాటుకుంటూ సుదూర ప్రాంతాలకేగారు.
తీరప్రాంతమే క్షేమమని నగరాలు నిర్మించారు
ఏప్రాంతమైననేని జాతి ధర్మం కాపాడాలని
మానవత్వమే వైష్ణవత్వమని
గుడి గోపురాలు నిర్మించారు

బుద్ధి జ్ఞానం ఉపయోగిస్తూ
ఉన్నత పదవులనధిరోహిస్తూ
కొత్త జీవితాలు ప్రారంభించి
తమనితాము చాటి చెప్పుకున్నారు
నాటి నుండి నేటి వరకు మర్యాదలు కాపాడుకుంటూ
నేడు గోల్కొండప్రాంతానికి
తిరిగి చేరుకుంటున్నారు

నేడు గోల్కొండ నేలపై మన శ్రీ వైష్ణవ సంక్షేమ సంఘం
చరిత్ర తిరిగి రాసింది.
తన పూర్వ వైభవాలను చాటి చెప్పాలనుకుంది
ఐకమత్యమే మహాబలం అంటూ
చేయి చేయి కలిపి కదులుతోందీ నవతరం

నుదుటన తిరుచూర్ణం కుంకుమ రేఖలూ
గాజుల గలగలలు అందెల సవ్వడులూ
కొప్పున కదంబాలు చీరకట్టు సింగారాలూ
వల్లెవాటు వదలని సంప్రదాయం మనది
వినయంతో విధులు పాటించమని మనవి.

ఆజానుబాహులూ అరవిందనేత్రులు
పంచకట్టుతో మన మగధీరులు
మరో విష్ణు సేనలా ముందుకి సాగుతారు
సరిగమల గమకాలు పలికే దిట్టలెందరో
అక్షరాలతో చమత్కారాలు చేసే చతురులెందరో
సకలకళా కోవిదులు మన శ్రీ వైష్ణవులు.

భక్తి పారవశ్యాల భజన కీర్తన గేయాలతో
వనితా ధృతి కార్యక్రమాలతో
కార్నివాల్ కేరింతలతో
వైష్ణవ వనితలందరూ కలిసి ముందుకు సాగుతున్నారు
మరో మంజునాదంలా

ఏరోజుకారోజే కొత్తకొత్తగా
ఏడాది కోమారు నవజీవన ధారగా
ఐకమత్యమే మహాబలం అంటూ చేయి చేయి కలిపి
సాగుతోందీ ఈ నవతరం

మమతల వంతెనలా మనసున్న మల్లియలా
గోల్కొండ వ్యాపారుల మానస పుత్రికల
మన సంక్షేమ సంఘం వెలిసింది స్వాగతం పలికింది.



కాల మహిమ-చర్విత చరణం

(కవిత)

ఔను నేను చూసాను
ప్రతినిత్యం రంగులు మారుతున్న
సొబగులు హంగులు మారుస్తున్న
జగాన్ని నేను చూశాను..చూసాను..

ఇంత వింత చోద్యాలదేమిటో
స్వయంగా కష్టాలు అనుభవిస్తూ
మరొకరి కష్టాలపై ఖుషీనొందే
ఎందరినో ఔను నేను చూశాను.చూసాను

తప్పొప్పులను ఆగక ఎంచుతున్న
నిత్యం అనునిత్యం నిలదీస్తున్న
తన తీరుతెన్నులను మార్చుకోని
జీవితాల్ని దగ్గరనుంచి చూశాను

అస్థిరమైన అస్తిత్వపు వర్చస్సుకై
ప్రతినిత్యం హంగర్భాటాలు చూసాను
సమయవాహిని ప్రకరణ వరదల్లో
కొట్టుకుపోతూ తల్లడిల్లతున్న మహామహులని చూసాను

నాడు కొదమ సింహంలా నడుస్తూ
హుందాగా దర్జాగా అడుగులు వేసేవాళ్ళు
నేడు కాళ్ళేత్తి అడుగువేయ సాయంకై
అర్థించే ఆక్రందనల పర్వాన్ని చూశాను

తనదనుకున్న బూర్జువా లోకాన్ని
కళ్ళలోని ఎరుపు జీరతో
నాడు నిలబెట్టిన వదనమే
ఉడిగిన ఆహార్యపు గర్వాన్ని
నేడు అదేపనిగా గమనించాను

చెయ్యెత్తి చేసిన చిన్ని సైగతో
నాడు పర్వతాలని సైతం కదిలించే
దమ్ము చూపిన రాజసమే అకులల్లే
నేడు వడిలి రాలిపోవటం చూసాను

కంఠంతోనే కరెంటుత్పత్తి చేస్తున్నారా అనిపించే
అలనాటి స్వర విన్యాస గళచక్రవర్తులే
గొంతుకకు బలవంతపు తాళపు గొళ్ళేన్ని
నేడు వేసి వుంచడం చూశాను

ప్రాయం బలం ధనం గళం
ఇవన్నీ కాల చక్ర మహిమని
వేలుపు దయచే మనకి అందినవని
సమయమే తుదకు గొప్పని తెలిసాను

అనునిత్యం తీరు తెన్నులు మారుస్తున్న
క్షణమాగక తప్పొప్పులు తెగ ఎంచుతున్న
జీవితాన్ని నేను దగ్గరనుంచి చూశాను
మారుతున్న జగాన్ని నేను చూశాను

అందుకే కాలం చెల్లక ముందే
మన పని ఇక్కడ అవ్వకముందే
సర్వదా మనకై తపించేవారిని
సడా ఆనందంగా ఉంచాలని తెలిసాను

అవును నేను మారుతాను
నిన్న నేటి నుంచి పాఠం నేర్చి
రేపు జీవితంలో కొత్తగా అడుగిడతాను
మనసులోని మనసుని ఖుష్ చేస్తాను.

విసురజ / జగన్నాథ్ వెలిదిమళ్ళ

FELICITATIONS TO SUPER SENIORS

(90 years and above)

AUGUST 2024 TO JUNE 2026

Name (Sri/Smt)
Akkinapalli Jogamma, Visakhapatnam
Anamthathmakula Sitamahalakshmi, Hyderabad
Anantatmula V Satyanarayana Kumar, Hyderabad
Avantsa Balakrishna Murthy, Visakhapatnam
Avasarala Suryakantham, Hyderabad
Avasarala Venkata Ratnam, Visakhpatnam
Bhimavarapu Sarangapani Rao, Hyderabad
Dronamraju Tayaramma, Kakinada
Gade Lalitha @ Ammajiamma, Hyderabad
Gade Ramakrishna Rao, Visakhapatnam
Gade Satyavathi, Visakhpatnam
Gade Subhadramma, Hyderabad
Guduru Komalavalli, Hyderabad
Huggahalli Murali Krishna Rao, Visakhapatnam
Kankipati Srinivasa Rao, Hyderabad
Mateti Jagannadha Rao, Hyderabad

Name (Sri/Smt)
Mateti V Chakradhar Rao, Hyderabad
Munaganti Dhanumjaya Rao, Hyderabad
Nemali Vittal Murthy, Hyderabad
Nidasanametla V Kameswara Rao, Kakinada
Nidasanametla Venkata Subbarao, Kakinada
Nyayapathi Ranganayakamma, Secunderabad
Panganamala Venkata Rama Mani, Hyderabad
Panganamamula Jagannatha Rao, Hyderabad
Parasa Ramaiah Pantulu, Tallapudi
Rachuri Lakshmi Prasannam, Hyderabad
Ramaraju Seethamma, Hyderabad
Tarigoppula Pattabhi, Hyderabad
Vaidyula V Narasimha Rao, Visakhapatnam
Viriyala Venkata Rao, Hyderabad
Yamujala Chakrapani, Hyderabad
Yamujala Mangapathi Rao , Visakhapatnam

Memorable Moments

2001 *Sangham formally registered with a revised set of by-laws.*

2011 *Celebrated a decade of service with grand 10th Anniversary celebrations.*

2020 *COVID-19 Relief: Distributed groceries to Brahmin families.*

2024
- ★ *Conducted first-ever EC elections through secret ballot as per by-laws.*
- ★ *Launched Vanitha Dhruti, the Women's Wing, to promote women's participation..*
- ★ *Distributed Educational Awards worth ?1.35 lakh to deserving students.*
- ★ *Launched a programme to honour community members aged 90 and above.*

2025
- ★ *Redesigned and modernized the Sangham website with real-time updates.*
- ★ *Strengthened digital outreach through active social media platforms.*
- ★ *Created Medical and Education Support Funds with QR-enabled bank accounts.*
- ★ *Launched Yuva Dhruti, the Youth Wing, to actively engage younger generations.*

2026
- ★ *Silver Jubilee Prelude: Honoured all former EC members (2001-2024).*
- ★ *Strengthened Life Membership, nearing 750 members.*

OUR VISION

- Create a banyan tree platform to unite Golkonda Vyaparis around the globe with an aim to support needy and deserving.
- Preserving and celebrating cultural heritage while encouraging innovative solutions.

OUR MISSION

- Connect and collaborate with Golkonda Vyaparis globally; communicate our ancestral success stories, knowledge, and perspectives, providing accessible communication tools that facilitates dialogue and promote understanding.
- Execute our visions, launch programs, and drive change with the support of Sangham, which provides the tools and resources needed to turn ideas into reality.
- Create an atmosphere of mutual trust and co-existence, thus align with the brahmin philosophy of “Brahmano Bahujana Priya” and our great Hindu philosophy of “Vasudhaika Kutubakam.

GVSS Educational Fund - Nurturing Excellence, Empowering Futures

To encourage academic excellence and support meritorious students, our Sangham has established an Educational Fund to recognize and assist toppers in their educational journey. We appeal to all members and well-wishers to contribute generously to this noble initiative and help shape a brighter future for deserving young achievers.

Bank
SBI, Puppalaguda
A/c No: 44161681034
IFSC : SBIN0021790

GVSS Medical Fund-A Helping Hand in Times of Need

To provide timely financial assistance to needy members and their families during medical emergencies and health-related hardships, our Sangham has established a Medical Fund. We earnestly appeal to all members and well-wishers to contribute generously to this humanitarian initiative and help ensure that no one faces a health crisis alone.

Bank
SBI, Puppalaguda
A/c No : 44157164383
IFSC : SBIN0021790

Life Membership - Together for Today, Committed for Tomorrow

Join as a Life Member and become a lifelong partner in the growth, service, and future of our Sangham. Your enduring support will strengthen our collective endeavors and help build a lasting legacy for generations to come.

Bank
SBI,Padmaraonagar
A/c No : 62194586330
IFSC : SBIN0002772

GVSS CULTURAL FUND

A forthcoming initiative seeking your support to preserve our heritage.

Behind every success there is a name...

Shri Indurthi Vijayasarathi	IT Services
Shri Panganamamula Venkata Manohar Rao	IT Services
Smt Avasarala Sudha	IT Services
Shri Mylavarapu Kameswara Rao	Audit of Sangham Accounts
Shri Punnamaraju Vinayaka Rajasekhar	Filing of Sangham IT Returns
Shri Mylavarapu Satya Prabhakara Rao	Renewal of Sangham Registration
Shri Thammiraju Venkata Seshu and Smt Thammiraju Sridevi	Guiding Hands, Generous Hearts. Supporting Our Journey from Annual Calendars to the Silver Jubilee Souvenir
Shri Thammiraju Sitaramayya	A Towering Pillar of Guidance

CORE COMMITTEE

Shri Avasarala A.S. Ramarao
Shri Mylavarapu Satya Prabhakara Rao
Smt Avasarala Sudha
Smt Nidasanametla Vaidehi
Smt Panganamamula Prashanthi
Shri Avasarala Venkata Ramana Murthy

EDITORIAL COMMITTEE

Shri Punnamaraju UM Rao - Chief Editor
Shri Avasarala A S Ramarao - Member
Shri Avasarala Venkata Ramana Murthy - Member
Smt Panganamamula N S Malathy - Member
Shri Parasa Kameswara Rao - Member

SOUVENIR COMMITTEE

Shri Punnamaraju UM Rao
Shri Shri Avasarala A S Ramarao
Smt Nidasanametla Vaidehi
Shri Avasarala Venkata Ramana Murthy
Smt Avasarala Sudha

CULTURAL COMMITTEE

Shri Parasa S Ravi Kumar
Shri Punnamaraju UM Rao
Smt Panganamamula Nagasayee Malathy
Shri Avasarala Venkata Ramana Murthy
Smt Punnamaraju Saroja

REGISTRATIONS COMITTEE

Shri Avasarala A S Ramarao
Shri Mylavarapu Satya Prabhakara Rao
Shri Velidimalla SSS Ananda Gopal
Shri Parasa Kameswara Rao

CATERING COMMITTEE

Smt Nidasanametla Vaidehi
Smt Panganamamula Nagasayee Malathy
Shri Velidandi V L Kantarao



We fondly remember Late Sri Anamthathmakula Narayana Rao & Late Sri Konduparti Narayana Srinath and pay our heartfelt tributes to them. Their steadfast support, and enduring legacy continue to inspire us.




A Note of Gratitude and Humility

While every effort has been made to include the details of all eminent personalities associated with our community in this Souvenir, some information may have been unavailable, incomplete, or inadvertently omitted. Any such omissions are entirely unintentional. If this has caused any disappointment to anyone, we sincerely regret it.

As we plan to publish an e-bulletin in the future, we warmly welcome additional information, updates, photographs, and valuable suggestions that will help us make our future publications more comprehensive and representative of our Sangham's rich legacy.

Editorial Team

V S RAO TAX CONSULTANTS



Rated as one of the best tax consultants as per justdial and google reviews

SERVICES OFFERED :-

-INCOME TAX FILINGS
-GST REGISTRATION AND FILINGS
-LABOUR LICENSE REGISTRATION
-TRADE LICENSE REGISTRATION
-FSSAI [FOOD LICENSE] REGISTRATION
-TAX PLANNING
-TAX MANAGEMENT
-EXPERT IN CAPITAL GAIN MATTERS [AT THE TIME OF PURCHASE OR SALE OF ASSET'S]
-MANY OTHER PERSONALISED FINANCIAL AND BUSINESS CONSULTATION SERVICES

S2-C57, SACHIVALAYA NAGAR MAIN ROAD, VANASTHALIPURAM , HYDERABAD.500070

9100469877 , 9182569877

Location

పాతికేళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 28-06-26 నాడు రజతోత్సవ వేడుకలు
జరుపుకుంటున్న గోల్కొండ వ్యాపారి సంక్షేమ సంఘ సభ్యులకు శుభాభినందనలు

JV Expeditions

A Divine Pilgrimage to

KAILASH MANASAROVAR YATRA

కైలాస మానససరోవర యాత్ర

"Your Devotion. Our Expertise. One Sacred Kailash Yatra."



B. KAVITHA, +91 9848070109, +91 8374550109

H.No. 1-10-145/A, Street No.8, Ashok Nagar, Hyderabad - 20

E-mail : kavitha@jvexpeditions.com

ప్రత్యేకతలు : ★ 15 సంవత్సరాల విజయవంతమైన కైలాస యాత్ర అనుభవం. ★ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా 14 రోజుల యాత్ర (నేపాల్ నుండి నేపాల్ వరకు). ★ అర్హత వున్నవారికి వీసా, పర్మిట్లు గ్యారెంటీ. ★ అనుభవజ్ఞులైన వేద పండితుల ద్వారా పూజలు మరియు హోమాలు. ★ అపార అనుభవము గల నేపాల్ పరివారంతో సేవలు అందించుట. ★ యాత్రకు ముందు మార్గదర్శక, యోగ శిక్షణ తరగతులు. ★ సీనియర్ సిటిజన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ మరియు సహాయం. ★ సంప్రదాయ శాకాహార భోజనం.

అనుబంధయాత్ర : 4 రోజులు ముక్తినాథ్ యాత్ర

"మీ యాత్రను సురక్షితంగా మరియు విజయవంతంగా పూర్తి చేయించడం మా లక్ష్యం"




























*Printed by : **SREECHAKRA PRINTERS, RED HILLS, Hyderabad - 500004***

*Designed by : **Tanuku Nareshbabu - 87903 61239***